

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం
9 ఏప్రిల్ 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి

**సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఎన్టీఆర్**

**రాష్ట్రానికి సురక్షితమైన డ్రైవర్ చంద్రబాబు**

**సంపద సృష్టించిన ప్రభుత్వం తెలుగుదేశం**

**అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి**

**ముస్లింలకు రక్షణ తెలుగుదేశం పార్టీతోనే**

**పింఛన్‌లో వైసీపీది శవ రాజకీయం**

**కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న జగన్**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి**



మార్టూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా గాడిలో పడుతుందని, తారకరాముని సంక్షేమ రాజ్యం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కోసం ప్రజలను ఏమార్చేందుకు కుట్రలకు పాల్పడుతున్నాడని, అధికారంలోకి వస్తే రాష్ట్రం దివాలా తీయడం ఖాయమన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో దివాలా తీసిందని,ఏ శాఖ ఏం పని చేస్తుందో అర్థం కాని పరిస్థితి అధికారులదన్నారు. రాష్ట్రానికి సురక్షితమైన డ్రైవర్ చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రజలకు టీడీపీ విజన్ - 2024 ఆవశ్యకత ఉందన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సంపద సృష్టించడానికి ఒక ప్రణాళిక ముందు చూపుతో ఉందన్నారు. అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరని, సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.



**ఎమ్మెల్యే ఏలూరికి జై కొడుతున్న ప్రజలు**

పర్చూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ప్రజల మద్దతు

మిగతా 3లో





## మాట తప్పిన జగన్‌కు మాదిగలు బుద్ధి చెప్పండి

**ఎస్సీ వర్గీకరణకు టిడిపి సంపూర్ణ మద్దతు**

**మీడియాతో ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల**

**ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపే ఎంఆర్‌పిఎస్ లక్ష్యం: ఆనంద్ మాదిగ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం కట్టుబడి ఉందని, ఎన్డీయే ప్రభుత్వ స్థాపనలో ఎంఆర్‌పిఎస్ భాగస్వామి కావాలని ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. ఎంఆర్‌పిఎస్ నేతలతో కలిసి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడారు. మాదిగల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని మాదిగల సంక్షేమ, అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు టిడిపి కట్టుబడి ఉందని, అధికారంలోకి రాగానే మా అధినేత నారా చంద్రబాబు నాయుడు పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతారని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు తొరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ మాదిగల ద్రోహి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట తప్పారని దుయ్యబట్టారు. మా నాయకులు మందా కృష్ణ ఆదేశాల మేరకు ఎన్డీయే కూటమికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ప్రకాశం జిల్లా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు శ్రీ క్రోధి నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు. షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పండుగ మీ అందరి కుటుంబాలలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నాను.

## రాక్షస పాలనను అంతమొందించాలి: బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పిలుపు

**నియోజకవర్గంలో ఊపందుకున్న ప్రచారం**

**దర్గాలో ప్రార్థనలు**

8 లో...







**మత్తు పదార్థాల రవాణా, విక్రయంపై ఉక్కుపాదం మోపాలి: ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాలు**

వివరాలు 7లో

# మీ ఆడపడుచుగా మీ ముందుకొచ్చా..

**దర్శి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి పాటుపడతా**

**తాతయ్య, మా నాన్న, నారపుశెట్టి శ్రీరాములు ఆశయాలను ముందుకు తీసుకువెళతా**

**దర్శిని అభివృద్ధి పథంలో నడిపిస్తా: కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పాటుపడతానని, ఎమెల్యేగా తన కు, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శి పట్టణంలో 19వ వార్డులో తెదేపా కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి సోమవారం ఉదయం చేపట్టిన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీ ఆడపడుచుగా మీ ముందుకొచ్చానని, నన్ను అశీర్వదించాలని, దర్శిని అభివృద్ధి చేస్తానన్నారు. మా తాత గొట్టిపాటి హనుమంత రావు, మానాన్న నరసయ్య, స్వర్గీయ మాజీ ఎమెల్యే నారపుశెట్టి శ్రీరాములు ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. మహిళలు పెద్దఎత్తున లక్ష్మికి ఘన స్వాగతం

మిగతా 3లో





## ఘనంగా శంకరం బాడీ సుందర చారి 47వ వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గేయ కవి పద్య కవి తెలుగు తల్లి గీతరచయితగా శంకరంబాడి సుందరాచారి గుర్తింపు పొందారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. శంకరం బాడీ సుందర చారి 47వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో సాహితీ నిలయంలో జరిగిన సంతాప సమావేశంలో రచయితలు ఆయనకు నివాళులు అర్పించారు. రావూరి నరసింహ వర్మ ప్రసంగిస్తూ ప్రభుత్వపరంగా స్కూల్స్ ఆఫ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసే అందులో ఇ మడ లేక కవిగానే వ్యాపకం కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొందారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాలాద్రి రావు ప్రసంగిస్తూ శంకరం బాడీ సుందరాచారి రచించిన మా తెలుగు తల్లి కి మల్లెపూదండ గీతాన్ని టంగుటూరి సూర్య కుమారి అద్భుతంగా ఆలపించిందని అన్నారు. రచయితలు ఆదం షఫీ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, ఎన్ కృష్ణ, రెంటాల రాధాకృష్ణమూర్తి, ఎం జాకబ్. జ్యోతి, భ్రమరాంబ, వెంకటరెడ్డి తదితరులు తెలుగు తల్లి పటానికి, శంకరాబాడి సుందరాచారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దూర ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓట్లను సద్వినియోగం చేసుకోవాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం నుండి వెళ్లి దూర ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు దేశం పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు నాగుల నరేంద్ర అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చేనెల మే 13 నా జరిగే ఎన్నికలలో దూర ప్రాంతాల్లో నివసిస్తున్న చెరుకుపల్లి మండలం లోని తెలుగుదేశం పార్టీకి చెందిన ఓటర్లు ఆరోజు వచ్చి ఓటు హక్కు వినియోగించుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన బూత్ కన్వీనర్లు వారి దగ్గర ఉన్న ఓటర్ లిస్టులో దూర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను మా దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు. అలా ప్రతి ఒక్క ఓటును సద్వినియోగం చేసుకుంటే రేపల్లె నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అత్యంత మెజార్టీతో గెలిచే అవకాశం ఉంది కావున ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

## కోపాన్ని విడనాడి సుఖశాంతులతో జీవనం సాగించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: క్రోధి నామ సంవత్సరములో ప్రజలందరూ క్రోధమును విడనాడి సుఖశాంతులతో జీవనం సాగిస్తూ సమాజంలో వర్ధిల్లాలని సమరసత సేవాఫౌండేషన్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచా రక్ జంజనం హేమశంకరరావు అన్నారు.సోమవారం ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఈసృష్టి ప్రారంభంలో విష్ణుమూర్తి ఆదేశానుసారం బ్రహ్మ ఈ సృష్టిని వేదాల ప్రకారం ప్రారం భించే పక్రియలో సోమకాసురుడు అనే రాక్షసుడు వేదాల ను దొంగిలించి సముద్ర గర్భంలో దాక్కున్నాడ న్నారు.శ్రీమహావిష్ణువు మత్స్యవతారమెత్తి సోమకాసురుని సహరించి వేదాలను రక్షించారన్నారు.ఈ సృష్టిని ప్రారంభించిన రోజే ఉగాదిఅన్నారు.పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రోజులు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ఈ వసంత నవరాత్రులలో అన్ని శ్రీ రామాల యాలలో ఉగాది నుండి శ్రీరామనవమి వరకు తొమ్మిది రోజుల వరకు సాయంత్రం గం7 ల నుండి గం 8 ల వరకు "శ్రీరామ జయరామ జయజయరామ " విజయ మంత్రం భజన సంకీర్తన, సత్సంగములు నిర్వహించా లని శంకర్రావు కోరారు.

# గెలుపే లక్ష్యంగా తనయుల ఇంటింటి ప్రచారం





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసిపి అభ్యర్థులకు శ్రీరామరక్ష అని ఎంపీ మోపిదేవి, డాక్టర్ గణేష్ ల తనయులు మోపిదేవి రాజీవ్, డాక్టర్ సృజన్ స్పష్టం చేశారు. గెలుపే లక్ష్యంగా సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వారు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 22వ వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార పరంపరలో మోపిదేవి రాజీవ్, డాక్టర్ సృజన్ లు తనదైన శైలిలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అభ్యర్థి డాక్టర్ గణేష్ ను గెలిపించాలంటూ అభ్యర్థించారు. దుకాణాలు, హెూటల్స్, చిన్న చిన్న స్టాల్స్ మరియు రోడ్డు ప్రక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులను సైతం ఆత్మీయంగా పలకరిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రచారంలో తమదైన శైలిలో ముద్ర వేశారు. ఆత్మీయ పలకరింపులతో పులకరిస్తున్న సామాన్యులు రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని వాగ్దానం చేస్తున్నారు. ఈ సందర్భంగా మోపిదేవి రాజీవ్, డాక్టర్ సృజన్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా కుల మతాల కతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని తెలిపారు. మీ కుటుంబాలలో మంచి జరిగిందని పిస్తేనే ఓటేయమని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇలా ఓటు అడిగిన నేతలు లేరని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్ ను ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు ఎంపీ మోపిదేవి సారథ్యంలో రేపల్లెలో వైసిపి అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ ఘనవిజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్ లు బేతపూడి కోటేశ్వరరావు, చదలవాడ శ్రీనివాసరావు, బొల్లిశెట్టి సత్యనారాయణ(పండు) కట్ట సుబ్బారావు,అద్దెపల్లి వెంకట స్వామి, వైసిపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం స్వేచ్ఛగా ఓటు వేయండి బాపట్ల జిల్లా పోలీస్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉందనే భరోసాను కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీసులు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలు స్వచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పిస్తూ బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 8న సోమవారం జిల్లా పోలీస్ అధికారులు కేంద్ర సాయుధ బలగాలతో చీరాల 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, ఆదినారాయణపురం, న్యూకాలనీ లలో, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అనమలమూరు, పమిడిపాడు గ్రామాలలో, యద్దనపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలూరు, తనుబోదువారిపాలెం గ్రామాలలో మరియు నిజాంపట్నం నందు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజ లకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల కమిషన్ సూచించిన మార్గద´ర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకుంటు న్నామని, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## తాగునీటిని దుర్వినియోగం చేయరాదు



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల తహశీల్దారు ఏ. శ్రీశిల్ప, ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తాగునీటి అవసరాలపై జిల్లా కలెక్టరు పలు సూచనలు అధికారులకు చేశారు. అనంతరం మండల తహశీల్దారు శ్రీశిల్ప మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో కాల్వల ద్వారా సరఫరా అయ్యే నీటిని తాగునీటి చెరువుల్లో నింపనున్నామని తెలిపారు. ఈ నీటిని వ్యవసాయ అవసరాలకు, చేపల చెరువులకు వినియోగించరాదని అట్లు దుర్వినియోగం చేసిన వారిపై తగిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు నిఘావుంచి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

## సమాజ సేవలో వాసవి క్లబ్ సేవలు నిరుప మానం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమాజ సేవలో భట్టిప్రోలు వాసవి క్లబ్ సేవలు నిరుపమానమని రీజన్ చైర్మన్ కెసిజిఎఫ్ కూరాళ్ళ రవికుమార్ అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షుడు బూర్లె సుబ్బారావు ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సదస్సు సోమవారం జరిగింది.ఈ సందర్భంగా కేసిజిఎఫ్ బూర్లే చంద్రశేఖరరావు సమకూర్చిన మంచినీటి కుండలను గ్రామ ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భట్టిప్రోలు క్లబ్ స్థాపించిన నాటి నుండి క్రమం తప్పకుండా వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి కుండలను క్లబ్ తరపున ఏర్పాటు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, విద్యార్థులకు స్కాలర్షిప్లు,ఉపకార వేతనాలు, గ్రామంలో చెట్లు నాటడం పలు కార్యక్రమాలు చేపడుతున్నారని ఈ సందర్భంగా క్లబ్ సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ తూనుగుంట్ల వెంకటేశ్వర్ గుప్తా,ఐపీసీ తూనుగుంట్ల శ్రీధర్,బూర్లె విజయ్ కుమార్,టి ఈశ్వర్ బాబు,సిల్వర్ స్టార్ బొలిశెట్టి శ్రీనివాసరావు, మద్దుల రాజారామ్,విడేల శ్రీనివాసరావు, మాటూరు ఉమాశంకర్,టి శివ ప్రసాద్,బి రోజారాణి,ఎం లక్ష్మి ప్రియ,కే జయలలిత,ఎం మహా వెంకటేశ్వరరావు,కొత్త నాగ వెంకట రవితేజ,బూర్లె సుబ్బారావు,వాసవి కుబేర వనిత క్లబ్ సభ్యులు కోట జయలలిత,టీ బేబీ రాణి,మద్దుల లక్ష్మి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంటలు పూడ్చడంలో లేని శ్రద్ధ ఓట్లు అడగడంలో ఉంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రోడ్లపై గుంటలు పూడ్చటంలో లేని శ్రద్ధ ఓట్లు అడగడంలో మాత్రం ఉందని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ విమర్శించారు. పట్టణంలోని అంకమ్మ చెట్టు మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న మురికి గుంతను బాగుచెయ్యాలని కోరుతూ టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాసంశెట్టి మాట్లాడుతూ రేపల్లె పట్టణ ప్రవేశ మార్గంలో గత ఆరు నెలలు మూడు రోడ్ల కూడలి మధ్యలో మురికి గుంట ఉండటం సిగ్గుచేటు అన్నారు. మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు, కొనిజేటి రోశయ్య విగ్రహాల సాక్షిగా నిత్యము రద్దీగా ఉండే మూడు రోడ్ల ప్రధాన రహదారిపై మురికి గుంట ఉండటం దౌర్భాగ్యం అన్నారు. పేటేరు, అవనిగడ్డ ఆరవపల్లి నుండి నిత్యము వాహన చోదకులు ప్రయాణికులు సంచరించే ఈ ప్రాంతంలో ఏర్పడిన పెద్ద గుంటను పూడ్చలేని అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం తిరగటం విచారకరమన్నారు. ఆరు నెలలుగా గుంటను పూడ్చలేని నాయకులు అధికారం వస్తే ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. కనీసం రోడ్లపై గుంటలను కూడా ఉచ్చలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటని అన్నారు .ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారులను సంప్రదిస్తే మున్సిపాలిటీ వారిని సంప్రదించాలని ఒకరిపై ఒకరు చెప్పటం తప్ప సమస్యను పరిష్కరించలేదని ఆగ్రహించారు. 2014- 18 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామాలలో సైతం రోడ్లను వేసి అభివృద్ధి పరిచిన ఘనత అనగాని సత్యప్రసాద్ కి చెందుతుందన్నారు. రేపల్లె- చెరుకుపల్లి, రేపల్లె-నిజాంపట్నం రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత అనగానిదే అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని ఓట్లు అడిగే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగల్ల సుబ్రహ్మణ్యం, సురేష్, భాష, జనసేన నాయకులు సాయి పృథ్వి, బిజెపి నాయకులు వెంకటేశ్వరరావు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి





**మొదటి పేజీ తరువాయి** పెరుగుతుంది. పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరికి జనం జై కొడుతున్నారు. రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించేందుకు వైసీపీ నుంచి నాయకులు కార్యకర్తలు ఊర్లకు ఊర్లు పెద్ద ఎత్తున ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. సౌమ్యుడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరి వెంట కలిసి నడుస్తూ అభివృద్ధి కరుడుగట్టిన వైసీపీ నేతలు సైతం మేము సైతం వేలూరి వెంట అంటూ ముందుకు నడుస్తున్నారు.

**పార్టీలో చేరిన వారు వేరే...**

నాగులపాలెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో దుడ్డు సంజయ్ బాబు, ఏజర్ల చిన్నబాబు, దుడ్డు సత్యంబాబు, దుద్దు సతీష్, తేళ్ల వినయ్, తేళ్ల వికాస్, గనిపిశెట్టి సాగర్, నగరికంటి కపిల్, కూరాకుల సునీల్, కూరాకుల రాంబాబు, బడుగు మిల్టాన్, తెనాలి బెంజిమెన్, సాధు మోషే, దాసి జీవన్, కొమ్ము ఏసోబు, నలతోటి మార్కు, ఏజర్ల ప్రసాద్, సాదు జాన్, రుద్రపాటి వీరయ్య, షేక్ అల్లు, రుద్రపాటి అన్నారావు, బత్తుల కిరణ్, సాధు కళ్యాణ్, మిక్కిలి సన్ని బాబు తదితరులు ఉన్నారు.

**జొన్నతాళి నుంచి...**

జొన్నతాళి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిలో ఏలూరి వెంకటేశ్వర్లు,మురారి చిన్న శ్రీనివాస రావు, మురారి వెంకట్రావు, ఏలూరి లంచమయ్యా, కుంకుం తిరుపతి రాయుడు, శివరాత్రి చిన్న వీరస్వామి, దాలి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

**ఆదిపూడి గ్రామం...**

ఆదిపూడి గ్రామానికి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో బత్తుల రామారావు, పారి ఏసు పాదం, ధనరాజు పల్లి నాగరాజు, గొర్రెపాటి రోశయ్య, పారి వినోద్‌లు ఉన్నారు.

**చినగంజాం నుంచి...**

చిన్నగంజాం బాపయ్యనగర్‌కు చెందిన కొక్కిలి గడ్డ పోలయ్య, ఐల ఆంజనేయులు, కొక్కిలిగడ్డ అక్కేశ్వరరావు, కొక్కిలిగడ్డ అంకయ్య, భూమిడి రవీంద్ర, కొక్కిలిగడ్డ రాజారావు, ఐల శ్రీను, కొక్కిలిగడ్డ పరిశుద్ధ రావు, వల్లభూని నరేంద్ర, రేవు ఆదినారాయణ, కొక్కిలిగడ్డ ఏడుకొండలు, కొక్కిలిగడ్డ మరియమ్మ, రేవు లావణ్య, కొక్కిలి గడ్డ బ్రహ్మయ్య, వల్లభనేని ఆదాం బాల, ఐల వెంకటమ్మ, కొక్కిలిగడ్డ శేషమ్మ, వల్లభనేని లక్ష్మి, సంకె నారాయణ, కొక్కిలిగడ్డ ఏడు కొండలు, రేవుబాబులు,కొక్కిలిగడ్డ కోటేశ్వరరావులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**కడవకుదురు నుంచి..**

కడవకుదురు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, దోమందుల వెంకటేశ్వర్లు, దోమందుల కోటేశ్వరరావు, చిలక స్వప్న కుమార్, సుంకర వినోద్‌కుమార్, కుమ్మ ఆదాములు, బలసాని సోమయ్య., మురుకుపూడి మధుబాబు, పంది లాజర్, పంది మంగయ్య, చుండూరి నరేష్, రేపూరి దావీదు, ఈతముక్కల లక్ష్మయ్య, రేపూరి, పౌలు, కత్తి పుల్లారావు, రేపూరి అజయ్, చిలకా కుమార్, నాగబోయిన సుధాకర్, కొమ్ము బాబు, చిలక నవీన్, కొమ్ము రాజారావు, గాలి ప్రకాష్, కొమ్ము సుబ్బారావు, కత్తి చిన్న, గాలి సుబ్బారావు, సుంకర కోటేశ్వరరావు, పంది రవి, రేపూరి పెద్ద శేషయ్య, రేపూరి జయరాజు, కొమ్ము నాగేశ్వర రావు, రేపూరి చిన్న శేషయ్య, కత్తి శ్యాంబాబు, మురికిపూడి పున్నయ్య, చిలక రజిని, రేపూరి సురేష్ లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.





## ప్రజా సేవకే గొట్టిపాటి కుటుంబం అంకితం

### దర్శి ప్రజలే అభివృద్ధి సాధ్యం-గొట్టిపాటికి ఘనస్వాగతం

### రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

దర్శి మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని 13,14వ వార్డులలో ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి లక్ష్మి నిర్వహించారు.తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావ, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, కౌన్సిలర్లు బత్తుల తిరుపతయ్య, బత్తుల పద్మ, తెలుగు మహిళా నాయకురాలు శోభారాణి, నాయకులు రామగిరి, శ్రీనాథ్, శ్రీను, కొండలు, బీజేపీ నాయకులు తిండి నారాయణ రెడ్డి, బీజేపీ ఇంచార్జి మాడపాకుల శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, ప్రోగ్రాం కమిటీ మెంబర్ పసుపులేటి చిరంజీవి, ఐటి కో ఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మయ్య, నాయకులు పాపారావు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మీ ఆడపడుచుగా మీ ముందుకొచ్చా..





**మొదటి పేజీ తరువాయి** పలికారు. వార్డులోని టీడీపి, జనసేన నాయకులు కార్యకర్తలు సాదర స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు వాసు 19వ వార్డ్ కౌన్సిలర్ దారం నాగవేణి సుబ్బారావు, డాక్టర్ కడియాల లలిత్‌తో పాటు తెలుగు మహిళా నాయకురాలు శోభారాణి, ఉల్లి పిచ్చయ్య, దారం కొండా, తిరుమల వెంకీ (బిర్లా )సంగు కొండలు, దారం నరసింహ రావు, బి. జె. పి నాయకులు తిండి నారాయణ రెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షులు చాత రాసి కొండయ్య, ప్రోగ్రాం కమిటీ మెంబెర్ పసుపులేటి చిరంజీవి, ఐ.టి కోఆర్డినేటర్ ఉల్లి బ్రాహ్మయ్య, పాపారావు, టీడీపి జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్న ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది.

## అంబేద్కర్ జయంతి సభను అధికారికంగా నిర్వహించాలి

### ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయలను ఖర్చు పెట్టండి

### జిల్లా కలెక్టర్‌కు దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్ని అధికారికంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి వేడుక నిర్వహణకు ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 5 న జరిగిన జగజ్జీవన్ రామ్ జయంతికి లక్ష రూపాయలు, ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలకు లక్ష రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ, అంబేద్కర్ జయంతి జరుపుకునేందుకు ఎన్నికల కమిషన్ కొన్ని షరతులను విధించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయ ప్రచారానికి ఉపయోగించరాదని, ఈ సభలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రస్తావించరాదని, ఏ రాజకీయ పార్టీ కార్యకర్త, నాయకుడు ఈ సభలో మాట్లాడకూడదని, ఎన్నికల కమిషన్ సూచనలు చేసిందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ ఇచ్చినప్పుడు ఎప్పటిలానే, ఏప్రిల్ 14 న ఒంగోలు అంబేద్కర్ భవన్లో ప్రజల మధ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని గ్రామ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను వైభవంగా జరపాలని నీలం నాగేంద్రరావు కోరారు.

## తెలుగుదేశంపార్టీ బూత్ కమిటీ సభ్యుడు జూపల్లి కోటేశ్వరావు మాతృమూర్తి పేరమ్మ మృతి



దర్శి మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతి వెలమవారి వీధికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకుడు 18వ వార్డు బూత్ కమిటీ సభ్యుడు, జూపల్లి కోటేశ్వరరావు మాతృమూర్తి జూపల్లి పేరమ్మ (78) ఆదివారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందింది.విషయం తెలిసిన గొట్టిపాటి లక్ష్మి లలిత సాగర్ వారి గృహానికి వెళ్లి స్వర్గస్తులైన పేరమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కడియాల లలిత్‌సాగర్ ఆయన వెంట టిడిపి నాయకులు, మునిసిపల్ చైర్మన్ పిచ్చయ్య నారపుశెట్టి పిచ్చయ్య,టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను ఆదరించండి

### దళితుల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### 2వ డివిజన్‌లో అసెంబ్లీ అభ్యర్థి గౌస్, ఈదా ఎన్నికల ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీని ఆదరించండి, దళితుల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బీఆర్ గౌస్ ఓటర్లకు సూచించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని రెండవ డివిజన్ పరిధిలోని కేశవరాజు కుంట, చిన్న మల్లేశ్వర కాలనీల్లో డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి పర్యటించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే పరిపాలన, పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కో చైర్మన్ వద్దండి మల్లికార్జునరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుదర్శన రవి, ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల సుబ్బారావు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి కిషోర్, దండుప్రోలు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆరాధనలతో శక్తి, సంపదలు లభిస్తాయి

### ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వసంత నవరాత్రులలో అమ్మవారి ఆరాధన వలన వాక్కు, శక్తి, సంపదలు లభిస్తాయని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని బెజవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ దేవస్థానంలోని ధర్మపథం వేదికపై క్రోధి నామ సంవత్సర ఉగాది - వసంత నవరాత్రులు అనే అంశంపై ప్రసంగించారు. ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారి ఉపాసన మాటలు లేని వారికి వాక్కును ప్రసాదిస్తుందని, నడవలేని వారికి నడకని ఇస్తుందని, చూపు లేని వారికి చూపుని ప్రసాదిస్తుందని అన్నారు. వీటికి సంబంధించి అనేక పురాణ కథలను వివరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును బెజవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కేఎస్ రామారావు, శ్రీ కనకదుర్గ ప్రభ ఎడిటర్ డాక్టర్ గంగాధర్ కొచ్చర్ల, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## రిమ్స్ వైద్య కళాశాలలో రాయపాటి జగదీష్ ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థి యువజన సంఘాలు ఉద్యమ నేత ఒంగోలు ఎంపి అభ్యర్థి రాయపాటి జగదీష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం రిమ్స్ వైద్య కళాశాలలో పర్యటించారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, సిద్ధం సభకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ రాసిన రాయపాటి జగదీష్ ఉద్యోగస్తులు అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఇంకా కొంతమందికి జీతాలు రాలేదని వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మేలుకో విద్యార్థులతో సమావేశమై నర్సింగ్ కాలేజీ విద్యార్థులు సమస్యలు ఎక్కువగా ఉన్నాయని నర్సింగ్ కాలేజీ క్లాసులు తరగతులు లేకపోవడం హాస్టల్ లేకపోవడం చాలా బాధాకరమని, వాటిని వెంటనే ఏర్పాటు చేసే విధంగా పార్లమెంట్లో పోరాటం చేస్తానన్నారు. రిమ్స్ డైరెక్టర్ ఏడుకొండలని కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జిల్లా అధ్యక్షులు కార్తీక్ కరుణాకర్, ఒంగోలు నగర అధ్యక్షులు శ్రీకృష్ణ, నాగరాజ్, సందీప్, తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జీడి మామిడి తోట వేలం పాట



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోగల బాపట్ల జీడి మామిడి పరిశోధనా స్థానం నందు గల 2800 జీడి మామిడి చెట్ల ఫలసాయపు హక్కుల కొరకు 12.04. 2024 ఉదయం 11.30 గంటలకు బహిరంగ వేలం పాట ఏర్పాటు చేయడమైనదని జీడి మామిడి పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. కె. ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొన దలచిన పాటదారులు లక్ష రూపాయలు దారావత్తును డిడి రూపంలో సీనియర్ సైంటిస్ట్ హార్టి హెడ్ వారి పేరు మీద చెల్లుబాటు అయ్యే విధంగా ఏదైనా జాతీయ బ్యాంకులో తీయవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా లక్ష రూపాయలు ధరావత్తు డిడి సమర్పించి వేలం పాట ప్రారంభం అయ్యే లోపల సీల్డ్ కవర్ టెండర్ దాఖలు చేయవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 7382633656

## గుంటూరు రేంజ్ ఐ.జి ని కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ యొక్క ఆదేశాల మేరకు ఇటీవల గుంటూరు రేంజ్ ఐ.జి గా బాధ్యతలు స్వీకరించిన సర్వశ్రేష్ఠ త్రిపాఠి ని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఏప్రిల్ 8న సోమవారం గుంటూరు రేంజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ప్రస్తుత బాపట్ల జిల్లా పరిస్థితుల గురించి, రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలు గురించి వివరించినట్లు తెలిపారు జిల్లా ఎస్పీ.

## ఉగ్ర, మాగుంటలను సన్మానించిన అభిమానులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం చెన్నైలో జరిగిన టీడీపీ జనసేన బిజెపి అభిమానులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని, యువనేత మాగుంట రాఘవరెడ్డిని టీడీపీ మిత్రపక్షాలు బిజెపి జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, జనసేన అధ్యక్షు డు జానపాటి రాజా ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## 30 లోపు ఇంటి పన్నులు చెల్లించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఇంటి పన్నులు కాలి స్థలము పనులు ఈ నెల 30వ తేది లోపు మొత్తం పన్ను ఏక మొత్తంగా చెల్లించి 5శాతం రాయితీ పొందగలరు. డిమాండ్ నోటీసు కోసం వేచి చూడకుండా మీ అసెస్మెంట్ నెంబర్ లేదా డోర్ నంబర్ లేదా పాత ఇంటి పన్ను రసీదు తో నగర పంచాయితీ కార్యాలయము నందు గల ప్రత్యేక కౌంటర్ నందు పన్ను చెల్లించ వలసిందిగా తెలియజేశారు. సెలవు దినాలలో గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయము నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడమైనది. కావునా ఈ సువర్ణ అవకాశంను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొనవలసినదిగా తెలియచేశారు.

# కోరుతాడిపర్రు లో జయహో బీసీసదస్సు

అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భం గా తెలుగుదేశం పార్టీ మరియు జనసేన,బిజెపి పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో లో "జయహో బీసీ " బలహీన వర్గాలకు చెందిన బీసీ డిక్లరేషన్ ,బీసీ రక్షణ చట్టం మరియు 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ కులాల వారికి రూ4వేల పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమని బీసీ సెల్ వేమూరు నియో జకవర్గ అధ్యక్షులు బట్టు మల్లిఖార్జున రావుఅన్నారు. సోమవారం నియోజకవర్గంలోని అమృతలూరు మండలం కో రుతాడిపర్రు లో మల్లికార్జున రావు అధ్యక్షతన జయహో బీసీ సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల వారికి నేటి మానవ జీవన విధానం అనుగుణంగా 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని బీసీ కులాలలో పెళ్లి కానుక లక్ష రూపాయలు ప్రకటించడం ద్వారా పెద కుటుంబాలకు ఆసరాగా వుంటుందని, ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోయన వారి కుటుంబాలకు అండగా వుండే విధంగా ఈ ఉమ్మడి మేనిఫెస్టో లో రూ 10 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా వారి హక్కులను పరిరక్షించుకోవాడనికి బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడం సమాజంలో వారు ధైర్యం గా జీవించడానికి ఈ ఉ మ్మడి మేనిఫెస్టో ఉపయోగపడుతుంద ని ఆయన తెలియజేసారు. వేమూరు నియోజకవర్గంలో మన ప్రియతమ నేత మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యం లో మన బీసీ కులాలకు అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమం లో రాయన ప్రసాదరావు,పులిమి



డోలా శివకుమార్,రాజులపాటి వెంకటేశ్వరరావు,దీపాల శివప్రసాద్, కాకర్లమూడి ఏసుబాబు,ఊరేటి అశోక్, తాతా నాగేశ్వరరావు,ఓలేటి వసంతరావు,చిలువలంక రామచంద్రరావు,వేల్పూరి రామ స్వామి,చింతలపూడి శోభన్,తాతా వేణుబాబు,తాతా పాములు,తాతా రామ కోటేశ్వరరావు,జోగి గోపాలకృష్ణ,నూతక్కిశ్రీనివాస్, మురాల కృష్ణకుమారి, జనసేన,టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుపై ఓటేయ్యండి

**- 10వ రోజు ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల ప్రజలను కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా 10వ రోజు, గిద్దలూరు పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటికి తిరిగి టిడిపి, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుం ట శ్రీనివాసుల రెడ్డికు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మె



జార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల, పిడతల సరస్వతి గిద్దలూరు మాజీ జెడ్పిటిసి, 2019 బిజెపి గిద్దలూరు అసెంబ్లీ కాంటెస్ట్ క్యాండిడేట్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుదేకుల బాదుల్లా గిద్దలూరు నియోజకవర్గ గరీబ్ కళ్యాణ్ అన్న యువజన ఇన్చా కమల కమలపాటి చంద్రమోహన్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి సున్నవీర చక్రం గిద్దలూరు పట్టణం 1వ వార్డులోని గణేష్ నగర్, వినాయకుని స్వామిగుడి, చిన్న మార్కెట్, ఇంటింటికి తిరిగి ప్రచారంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంచడం



జరిగినది. ఈ ప్రచార కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ బిజెపి నాయకులు టీడీపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

# కాటంరాజు ఆలయంలో ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినం సందర్భంగా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో ప్రముఖ చారిత్రాత్మక ఆలయమైన కాటమరాజు దేవస్థానాన్ని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సోమవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి చేరుకున్న అన్నా రాంబాబుకు దేవస్థానం నిర్వాహకులు, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్పి యాదవ్ అధ్వర్యంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ నల్లమల అటవి ప్రాంతంలో కొలువై ఉన్న కాటమరాజు దేవస్థానంతో గత నాలుగు దశాబ్దాలుగా తనకు అనుబంధం ఉందని అన్నారు. పలు సందర్భాల్లో ఉగాది



ఉత్సవాల సందర్భంగా జరుగు వేడుకల్లో తాను స్వయంగా పాల్గొన్నానని అన్నారు. కాటంరాజును దర్శించుకున్న ప్రతి సందర్భంలో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తుందని ఆయన గుర్తుచేసుకున్నారు. కాటమరాజు చరిత్ర సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు.

# రాష్టంలో అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం తోని సాధ్యం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది అని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపుకుమార్ స్వామి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు తోనే సాధ్యం. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్నాడు నిత్యవసరాల వస్తువులు ధరలు పెంచి మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచాడు. సచివాలయం సిబ్బంది ఇతర అధికారులతో పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ చేయొచ్చు. కానీ అలా చేయకుండా జగన్మోహన్ రెడ్డి వృద్ధులను వికలాంగులను పంచాయతీ కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పెన్షన్ 4000 కి పెంచి ఇంటింటికి ఒకటవ తేదీన అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలతో రాష్ట్ర లోని ప్రజలు ఎవరు సంతోషంగా లేరు అని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాయమాటలు నమ్మి మరోసారి ఆయనకు ఓటు వేయవద్దు అని ఆయన ప్రజలను కోరారు. తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి అనగాని సత్యప్రసాద్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుందాం అని ఆయన అన్నారు.

## సిద్ధార్థ జైన్‌ను కలిసిన పివి కృష్ణారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి సిద్ధార్థ జైన్‌ను నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని విషయాలను వివరించారు.

## రోజురోజుకి టిడిపికి పెరుగుతున్న ఆదరణ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో రోజురోజుకీ టిడిపికి ఆదరణ పెరుగుతూ ఉంది దానికి నిదర్శనమే వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్న చేరికలే దొనకొండ మండల నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి అధ్యక్షతన కల్వకుంట్ల సుబ్బయ్య ఆధ్వర్యంలో మండలంలోని దొండపాడు గ్రామానికి చెందిన 45 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు వారికి దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి మామగారు కడియాల రమేష్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన బిడ్డలకు బంగారు భవిష్యత్తు కావాలన్నా అది ఒక తెలుగుదేశం ప్రభుత్వం లోనే సాధ్యమవుతుందని చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అందుకే వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుగ్గంపూడి కాశయ్య, తోట కోటేశ్వరరావు, బత్తుల గాలయ్య, పులిమి రమణ యాదవ్, సింగంనేని హనుమంతు, షేక్ సుభాని, విప్పర్ల శేషు, బోయపాటి సుబ్బయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వెంకటరామయ్య, గుమ్మ ఆంజనేయులు, దొండపాటి వెంకటేశ్వర్లు, దొండపాటి పోలయ్య, ఏడుకొండలు, కామేపల్లి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి.... ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అండగా నిలబడి గెలిపించండి కనిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి ప్రజాసేవకుడిగా పనిచేస్తానని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి చెన్నై నగరంలో కనిగిరి ప్రాంతానికి మండలానికి చెందిన తెలుగుదేశం జనసేన బిజెపి అభిమానులు నాయకులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉగ్ర, టిడిపి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు యువనేత మాగుంట రాఘవరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డికి రాఘవరెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఉగ్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు దోపిడీలు వ్యవస్థలను నాశనంచేసి లిక్కర్, ఇసుక, మైనింగ్, భూముల మాఫియాలతో దుర్మార్గపు పరిపాలన చేస్తూ రాష్ట్రాన్ని గంజాయి స్మగ్లింగ్ కేంద్రంగా మార్చినట్లు సంక్షేమాన్ని అభివృద్ధిని వదిలేసిన వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి ప్రతిఒక్కరు టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి అండగా నిలబడి సహకరించాలని రాష్ట్రభవిష్యత్ టిడిపి ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని కనిగిరి ప్రాంత సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని అందుకు అవసరమైన నిమ్జ్,రైల్వేలైన్,ట్రిబుల్ ఐటి, వెలుగొండ నీరు, ఇంటింటికి కుళాయి సాధిస్తానని నన్ను ప్రజాసేవకుడుగా మీఅందరివాడిగా అభిమానించి ఆశీర్వదించి గెలిపించాలని ప్రతిఒక్కరు తమ తమ గ్రామాలకువచ్చి ప్రచారంచేసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రామరాజ్యం స్థాపనకు చేయూత నివ్వాలని ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని భారీమెజారిటీతో గెలిపించాలని ప్రతిఒక్కరు ఆశీర్వదించాలని అన్నారు. ఈసందర్భంగా ఉగ్ర, రాఘవరెడ్డిని అభిమానులు గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, బొమ్మన బోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, ఎన్.సి. మాలకొండయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య, మన్నేపల్లి రవికుమార్, ఇండ్ల వెంకటసత్యం(బిజెపి) బొబ్బూరి రమేష్, కామనబోయిన వెంకటస్వామి,మన్నేపల్లి సురేష్, జానపాటి రాజా(జనసేన)తోటచిన్నా, గణపా సురేష్, నన్నసాని వరలక్ష్మయ్య యాదవ్, టి.కిరణ్ కుమార్, సంగిశెట్టి రమేష్, పలువురు టీడీపీ జనసేన బిజెపి నాయకులు, అభిమానులు, స్థానిక తెలుగుప్రజలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఉగ్ర ఇఫ్తార్ విందు



కనిగిరి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.అమరావతి మైదానంలో జరిగిన ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై ఉపవాస దీక్షను విరమించి దువా చేశారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని కోరే తెదేపా ప్రభుత్వం రావాలని ఉగ్ర ఆకాంక్షించారు. అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా వడ్డించారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు రోజా ఉండటం హర్షించే విషయం అన్నారు. ముందుగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులు ఉపవాసం విరమించారు. దువా చేసిన అనంతరం ముస్లిం సోదరులతో కలసి ఉగ్రనరసింహారెడ్డి నమాజ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు భారీగా పాల్గొని ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాది క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉగాది పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు.

## ఐలవరంలో వరికూటి లక్ష్మి ఎన్నికల ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో అశోక్ బాబు సతీమణి వరికూటి లక్ష్మి ఎన్ని కల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చేనేత కార్మికుని చేనేత మగ్గం వద్ద వరికూటి లక్ష్మీ రాట్నం వడికారు, తర్వాత ఇంటింటికి తిరుగుతూ వైయస్సార్సీపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటును వేసి రాష్ట్రంలో తిరిగి మళ్ళీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటికి వచ్చి అందుతాయని ఆమె అన్నారు.అదేవిధంగా వేమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త వరికూటి అశోక్ బాబును గెలిపించాలని అశోక్ బాబు సతీమణి వరికూటి లక్ష్మి కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఐలవరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు,ఎంపీపీ దావూరి వెంకట లలితమల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ, వైసీపీ నాయకులు మాచర్ల హేమ సుందరరావు, మాచర్లవెంకట రంగయ్య,బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండేందుకు టీడీపీ పాలన రాబోతోంది



నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన సాగుతోందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అధి నేత నారా చంద్రబాబునాయుడు పాలన రాబోతోందని, ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని రేపల్లె శాసన సభ్యు డు, తాజా ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొలగాని వారిపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాటాడుతూ రేపల్లె నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే టీడీపీ పాలనలోనే సాధ్యమన్నారు. గ్రామంలోని మహిళలు అనగానికి అడుగడుగునా హారతులిచ్చి ఆశీర్వదించారు. రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు తమ అమూ ల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, టీడీపీ నాయకులు మేకా శివరామకృష్ణ, నన్నా జయరావు, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభి మానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆనందబాబు,కృష్ణ ప్రసాద్ ల విజయం కోరుతూ భట్టిప్రోలు లో ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగు దేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కాఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ గ్రామంలోని తెలుగు దేశం,బిజెపి, జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 11వ రోజైన సోమవారం అద్దేపల్లి గ్రామ దేవత శ్రీ అడెమ్మ తల్లి గుడి ఎదురు డొంక,కాలువ వద్ద,అద్దేపల్లి రజక బజారు, అద్దేపల్లి దళితవాడ తదితర ప్రాంతంలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇం టిం టికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం, గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు,ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,అవతారపు శివ నాగేశ్వరరావు, కుందేటి కోట్లు,వేల్పూరి వెంకట్రావు, లంకా ప్రసాద్,బలిజేపల్లి అర్జునరావు,పద్మజా సుబ్బు, శంషుద్దీన్, ఆదిన బసవన్నయ్య ఇంతియాజ్,కుక్కల గోపి, బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## భారత జాతికి తెలుగు విప్లవ సాహిత్యం దిశానిర్దేశం చేసింది: అరసవిల్లి





బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: తెలుగు సాహిత్యంలో విప్లవ కవిత్వం అడుగుడిన నాటినుండి ఈ దేశం యొక్క దశ - దిశ మారిపోయాయని, భారత జాతికి స్ఫూర్తిని ఇచ్చి దిశా నిర్దేశనం చేసిన ఘనత విప్లవ సాహిత్యానికి దక్కుతుందని - విరసం అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త అరసవిల్లి కృష్ణ అన్నారు. బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి లోని వివేక కార్యాలయ ఆవరణలో వివేక సర్వీస్ సొసైటీ మరియు ధృతి సంయుక్త నిర్వహణలో 91వ నెలనెలా నందివర్ధనం సాహిత్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొన్న - విరసం అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ భావ కవిత్వంలోని కథా వస్తువులైన ప్రకృతి, ఆకాశం, వెన్నెలను అదృశ్యం చేస్తూ, వాస్తవిక దృష్టి, జన జీవన విధానం, ప్రజల కష్ట నష్టాలు కథా వస్తువులుగా అభ్యుదయ రచయితల సంఘం పుట్టిందన్నారు. అరసం సంస్థ పుట్టుక, 1924లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం ఈ రెండు ఘటనలు అనేక నూతన రచయితల పుట్టుకకి, సరి కొత్త భావజాలం ప్రసరణకి నాంది పలికాయి. కమ్యూనిస్టు మానిఫెస్టో పునాదులపై భావ కవిత్వపు చాయల నుండి సమ సమాజ నిర్మాణానికి అవసరమైన ఉద్యమాలను ఉసిగొల్పుతూ శ్రీ శ్రీ , శివ సాగర్ వంటి గొప్ప కవుల నుండి జాలువారిన అభ్యుదయ కవిత్వం జాతిని ప్రేరేపించింది. సామ్రాజ్యవాదం అంతమై సామ్యవాదం పుట్టుక రావాలని స్వాప్నికుల అభ్యుదయ భావాలు దేశం అంతటా పరిడవిల్లాయి ఎట్టకేలకు భారత స్వాతంత్ర్యం సిద్ధించి, స్వేచ్ఛా వాయువులను అందించినప్పటికీ, అన్ని సమస్యలకి పరిష్కారం లభించలేదని గుర్తించిన సాహిత్య వేత్తల కలం నుండి నక్సల్బరీ ఉద్యమం పుట్టుక జరిగింది. సమకాలీన సమాజంలో జరిగిన అనేక పెనుగులాటలతో స్పష్టమైన విధానాలతో నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని రగిలించే ఉద్దేశ్యంతో 1966-67 లో నక్సల్బరీ ఉద్యమానికి పురుడు పోసిందని వివరించారు. రచయితలారా మీరెటు వైపు? అని విద్యార్థి లోకం సంధించిన ప్రశ్నకు బదులుగా విప్లవ కవిత్వానికి బీజం పడింది. ఈ కార్యక్రమంలో ముందుగా వివేక సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఎన్ వి వి నాగరాజు, ధృతి అధ్యక్షులు కళ్ళం హరినాథ రెడ్డి, రసరంజని శాస్త్రి, బీరం సుందరరావు జ్యోతి ప్రజ్వలన చేసి, సమావేశాన్ని ప్రారంభించారు.

## ఉపాధి హామీ కూలి మృతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగళకుంట గ్రామంలో ఉదయం ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులకు హాజరు అయిన, దేశబోయిన పెద్ద కాశయ్య తండ్రి లక్ష్మయ్య ఎఫ్‌సి అనుపని ప్రదేశంలో ఒక్క సారిగా కుప్ప కూలి పడిపోవడంతో ఉపాధి హామీ పథకం సిబ్బంది వెంటనే 108 వాహనం పిలిపించారు. వారు వచ్చి చూసి చనిపోయినట్లు నిర్ధారించుట జరిగినది. సదరు విషయమును ఎఫ్ఎ, టిఎల ద్వారా తెలుచుకున్న యంపిడిఓ, ఎపిఓ, జెఇ అందరూ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వారితో మాట్లాడటం జరిగింది. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళటం జరిగింది.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, దుప్పల పూడి రాజశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పన్నెండు మంది వైసీపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాను వేసి టీడీపి కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సాదరంగా టీడీపిలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన కనపర్తి కాంతయ్య, కొండ్రు ప్రసాద్, కాగిత అలెగ్జాండర్, గోనె రమేష్, గజ్జెలపూడి మేషేక్, కాగిత ప్రేమియ్య, చల్లపల్లి యేసుబాబు, మిక్కిలి ప్రవీణ్, గొర్రుముచ్చు దిలీప్, చల్లపల్లి ప్రసాద్, కాగిత జీవరత్నం, చల్లపల్లి తేజలను పేరు పేరున అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంపద సృష్టించటం చంద్రబాబుతోనే సాధ్యం

## - 7వ రోజు నియోజకవర్గ పర్యటనలో ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసని, అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు తెలియచేశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలంలోని జమ్ము లపల్లె, ఆదిమూర్తిపల్లె, అంకాలమ్మపల్లె, ఉయ్యాలవాడ, సింగంపల్లె, లింగాపురం, సూరెపల్లె, విట్టమూర్తిపల్లె, గడికోట, దేవనగరం, సంజీవరాయునిపేట, దంతెరపల్లె, పరమేశ్వరనగర్, అంకిరెడ్డిపల్లె, ఓబులాపురం, దొడ్డంపల్లె, ముండ్లపాడు, గ్రామాలలో పర్యటన కొనసాగిస్తూ అవ్వ, తాతలు, అక్క, చెల్లెమ్మలు, మహిళలు, గ్రామ పెద్దలను కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుతూ, నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరు అని, సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అండించటం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరుని అందిస్తాము. అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్ను నిషేధిస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధిస్తాం. జగన్ మోహన్ రెడ్డి చీప్ లిక్కర్ వల్ల ప్రజల ఆరోగ్యం పాడైపోయి ఆసుపత్రి పాలవుతున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ చేస్తున్న రాచక పాలనకు అంతం పలకాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దులూరులో బిఎన్ ఎన్నికల ప్రచారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దూలూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి



ఉమ్మడి అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గ్రామ అధ్యక్షులు మహేంద్ర, నువ్వల మీరయ్య, దాసరి రవి, రావులపల్లి సురేష్, నన్నూరు



నాగేశ్వరావు, మండల సెక్రటరీ నరసింహారావు, పిచ్చయ్య, చంద్రశేఖర్, చిదల్ల శ్రీనివాసరావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, మహిళలు అధ్యక్షులు మాధవి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ పిలుపు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ మండలంలోని పరిటాల వారి పాలెం గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని



బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత టిడిపి అధ్యక్షులు చంద్రబాబుకి చెందుతుందని ఆయన అన్నారు టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ఆయన ప్రచారం నిర్వహించారు గడచిన ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం అవలంభించిన చర్యలతో రాష్ట్రంలో అభివృద్ధి 20 సంవత్సరాలు వెనుకకు పోయిందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంట్ మహిళ కార్య నిర్వాహక కార్యదర్శి నాగు బోతు సుజాత మండల మహిళా టిడిపి అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ అప్పయ్య పేరయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు

# మార్కాపురం టిడిపి అభ్యర్ది నారాయణరెడ్డి గెలుపు కోసం సోదరుడు కందుల వేణుగోపాల్ రెడ్డి ప్రచారం



కొనకనమిట్ల మేజర్ న్యూస్: మండలంలోని వద్దిమడగు లో ఇంటింటికి మన కందుల ప్రజాగళం ఎన్నికల ప్రచారం ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సోదరులు కందుల వేణుగోపాల్ రెడ్డి సోమవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల టిడిపి కన్వీనర్ మొరబోయిన బాబురావు, తెలుగుదేశం నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సప్పిడి రామలింగయ్య, నరసింహారావు, అంకాల రోశయ్య, గొట్లగట్టు సర్పంచ్ పెరికి సుఖదేవ్, వద్దిమడుగు పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో విశేష పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామ హైవే సమీపంలో ఉన్న శ్రీ కాలభైరవ ప్రసన్న స్వామి దేవస్థానం ఆలయంలో



అమావాస్య సందర్భంగా ఆలయ ఇంచార్జ్ బి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ పూజలు అనంతరం వచ్చిన భక్తులందరికీ టి.మాల్యాద్రి సతీమణి పోలమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు ఆంజనేయులు తెలిపారు.

# టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

## - ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిన ఎస్టీ కుటుంబాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం ఎస్టీ కుటుంబాలు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వ రావుకు కందుకూరు పార్టీ కార్యాలయంలో సోమవారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రామ టిడిపి నాయకులు పొట్లూరి శివన్నారాయణ, యాకసిరి శ్రీను ఆధ్వర్యంలో పలు కుటుంబాల వారు నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. చలంచర్ల ప్రసాద్, చేవూరి బాలయ్య, నాగముక్కల లక్ష్మణ్, చేవూరి శ్రీనివాసులు, ఆదుర్తి శ్రీను, పొట్లూరి శ్రీను, కత్తి ఆంజనేయులు, చలంచర్ల సురేష్, మానికల చెంచయ్య, కత్తి నారాయణ, తలపల ఫిలిప్, పొట్లూరి తిరుమల, పొట్లూరి వెంకటేశ్వర్లు, చలంచర్ల గిరి, యాకసిరి వెంకయ్య, కత్తి సాంబయ్య, తలపల శ్రీను, కొమరగిరి దుర్గాప్రసాద్, తాటి రాజయ్య, యాకసిరి శ్రీను, ఇండ్ల చందు, యాకసిరి మహేష్‌లను ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, మెట్టా శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంకట రమణ, వెంకట్రావు, శ్రీధర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రతో మండల టిడిపి మైనార్టీ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం సాయంత్రం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు మాజీ ఎమ్మెల్యే, కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా,పలువురు టిడిపి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగ్రను ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సన్మానించి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ రజ్జాబ్ బాషా, షేక్ ఖలీల్, రుసుం మున్నా,జానీ తదితరులు ఉన్నారు.

# బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి

## - జయహో బీసీలో మోరుబోయిన, పువ్వాడి

పామూరు, మేజర్‌న్యూస్: బీసీల ద్రోహి సీఎం జగన్మోహన్ రెడ్డి అని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొరుబోయిన గంగరాజు యాదవ్, టిడిపి



మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని బోడవాడ గ్రామంలో జయహో బిసి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేసిందన్నారు. బీసీలకు ఎక్కువ పదవులు ఇచ్చి ఆర్థిక సమాజాభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు కృషి చేశారన్నారు. జగన్ బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపిని బంగాళాఖాతంలో కలిపి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు డేగా నాగరాజు, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, ఎర్రగొర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోన చేసిన అవినీతిని ఒప్పుకుంటూ నన్ను కలెక్షన్ ఏజెంట్ అనడాన్ని ఖండిస్తున్నా: నరేంద్రవర్మ

నీ అవినీతిని ప్రశ్నిస్తే? నన్ను నీ కలెక్షన్ ఏజెంట్ అంటావా? :వేగేశన

కలెక్షన్ కింగ్ గా పేరు తెచ్చుకున్న నీ స్థాయి ఎక్కడ ? పారిశ్రామిక వేత్తగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న నా స్థాయి ఎక్కడ..?

మన ఇద్దరి మధ్య తేడా రాబోయే ఎన్నికలో ప్రజలే నిర్ణయిస్తారు

వేగేశన ఫౌండేషన్ ద్వారా 10ఏళ్ళుగా ప్రజలకు సేవ చేస్తున్న నాతో నీకు పోలికా?

మీ అవినీతి చిట్టా మొత్తం నా దగ్గర ఉంది ఆధారాలతో సహా తీసుకొని బాపట్ల గడియార స్థంభం వద్దకు నేను వస్తా.. మీరు నిరూపించుకోవడానికి మీరు సిద్ధమా?

వచ్చేది పేదల, బడుగు బలహీన వర్గాల ప్రజాప్రభుత్వమైన మనందరి సంకీర్ణ ప్రభుత్వమే




బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి పార్టీ కార్యాలయంలో బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అడుగడుగునా అవినీతి మయమైన వైసీపి పాలనపై మండిపడ్డారు, కోన రఘుపతి 5ఏళ్ల పాలనలో చేసిన అవినీతిపై బహిరంగ చర్చకు రావాలని నరేంద్రవర్మ సవాల్ విసిరారు.తండ్రి రాజశేఖర్ రెడ్డి మరణంతో సానుభూతి తో ఒకసారి ఎన్నికల్లోకెళ్లిన జగన్ మోహన్ రెడ్డి, మరో సారి పినతండ్రి వివేకానంద రెడ్డి మరణాన్ని కూడా రాజకీయం చేసి తెలుగుదేశం పై బురదజల్లి ప్రజల్లో సానుభూతి పొందారన్నారు, ఇప్పుడు పేదలు, వృద్దులు, వికలాంగుల ఫెంక్షన్లను అడ్డు పెట్టుకుని, వాలంటీర్ వ్యవస్థకు టీడీపి కూటమి వ్యతిరేకమని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేసుకుంటూ ప్రజల్లో పరితాపము పొందే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు.రాష్ట్రంలో పేదల ఫెంక్షన్ వ్యవస్థకు మొట్టమొదట శ్రీకారం చుట్టేందే అన్న యన్ టీ రామా రావు అని అన్నారు. దఫదఫాలుగా ఫెంక్షన్ పెంచిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఈ ఎండల్లో సచివాలయాల వరకూ వెళ్లి క్యూలైన్లలో నిలబడి ఫెంక్షన్ తెచ్చుకోవడం కష్టం కాబట్టి సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి ఫెంక్షన్ పంపిణీ చేయాల్సిందిగా చంద్రబాబు నాయుడు సీఎస్ తోనూ ఎన్నికల కమిషన్ తోనూ మాట్లాడిన విషయాన్ని నరేంద్రవర్మ గుర్తుచేశారు. జనసేన బాపట్ల నియోజక వర్గ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ కోన రఘుపతి ఎన్నికల హామీల్లో భాగంగా బాపట్ల అగ్రికల్చర్ కాలేజిని యూనివర్సిటీ చేయడానికి కృషి చేస్తామని అధికారంలోకి వచ్చాక ఆమాటను తుంగ లో తొక్కారని విమర్శించారు. ఉన్నత విద్యామండలి డిగ్రీకాలెజీ కోసం రెండున్నర ఎకరాల స్థలం అడిగితే ఆ విషయాన్ని పక్కన పెట్టి బాపట్లలో జనరల్ డిగ్రీకాలేజీనే లేకుండా చేసిన ఘణత కోన రఘుపతికే దక్కు తుందన్నారు. బాపట్లలో ఉన్న రైతు శిక్షణా కేంద్రాన్ని గుంటూరుకి, మానవ వనరుల అభివృద్ధి సంస్థను మంగళగిరికి తరలించడంలో రఘుపతి ముఖ్యభూమిక పోషించారని మండి పడ్డారు. ఎడ్యుకేషన్ హబ్ గా ఉన్న బాపట్లను గంజాయి హబ్‌గా మార్చడంలో నూటికి నూరుశాతం విజయవంతమైన ఏకైక వ్యక్తి కోన రఘుపతి అని ఘాటుగా విమర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క వర్గాన్ని న్యాయం చేయక పోగా తీవ్రమైన మనో వేదనకు గురిచేసిన కోన రఘుపతికి ఈ ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గ ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతారన్నారు. జాబ్ క్యాలెండర్ లేదు,మద్యం షాపుల్లో పని చేసే పనోళ్లుగానే చూస్తు న్నారు తప్ప, యువకుల కోసం ఈ ప్రభుత్వం ఏం చేసిందని?ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల కోసం కేంద్రం ఇచ్చే క్రాఫ్ ఇన్సూరెన్స్ లేదు, తుఫాను కారణంగా పంటల్ని నష్టపోయిన రైతులకు ఇంతవరకూ నష్టపరిహారం రాలేదు. త్రిబుల్ తలాక్ రద్దు చేసిన బీజేపీ, బీజేపీ సంకీర్ణ కూటమికి మైనారిటీ మహిళల పెద్ద ఎత్తున తమ మద్దతు పలుకుతున్నారన్నారు. కేంద్రంలో 410సీట్లతో తిరుగులేని శక్తిగా నేషనల్ డెమోక్రటిక్ అలియన్స్ పాలన అందించబోతోందని జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె.మణియాదవ్, కె.శ్రీనివాస్ రాజు, జనసేన నాయకులు జి.తులసికుమారి, తెలుగుదేశంపార్టీ నాయకులు సలగల రాజశేఖర్‌బాబు, గొలపల శ్రీనివాసరావు, మానం విజేత తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పదవ తరగతి మూల్యాంకనం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 10వ తరగతి జవాబు పత్రాలకు సంబంధించిర మూల్యాంకనం సోమవారంతో ముగిసిందని జిల్లా పరీక్షల పరిశీలకులు ఎమ్ఆర్ ప్రసన్నకుమార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం డి.ఆర్. ఆర్.ఎం మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కే శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ నేతృత్వంలో 10వ తరగతి పరీక్షలు మూల్యాంకనం ప్రశాంతంగా నిర్వహించామని అన్నారు పరీక్షలకు సంబంధించి బందోబస్తు పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కలెక్టర్ ఇచ్చిన సహాయ సహకారాలతో పరీక్షలు మూల్యాంకనం ముగిసే అన్నారు. మూల్యాంకనానికి సీ ఈ 120 ,ఏ ఈలు 720, స్పెషల్ అసిస్టెంట్లు 200మంది కలిపి 1200మంది మూల్యాంకణంలో పాల్గొనడం జరిగింద న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి సుభద్ర మాట్లాడుతూ జిల్లాలో జిల్లాకు 1,96,697 జవాబు పత్రాలు వచ్చాయని, పేపర్లు రుద్దడానికి 120 గ్రూపులు ఏర్పాటు చేశామన్నారు. ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు ఆరు రోజులపాటు మూల్యాంకన ప్రక్రియ కొనసాగిందన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షలపరిశీలకులు ఎంఆర్.ప్రసన్నకుమార్ నేతృత్వంలో పరీక్షలు, మూల్యాంకనం ప్రశాంతంగా ముగించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగపు సాయ కమిషనర్ కేశి, డిసిఇబి కార్యదర్శి వై.వెంకట్రావు ఒంగోలు, మార్కాపూర్ డిప్యూటీ డిఈవోలు అనిత రోజ్‌రాణి, చంద్రమౌళీశ్వరరావు, ఒంగోలు ఎంఈఓ కిషోర్ పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్ర పటానికి విభిన్న ప్రతిభావంతులు పాలాభిషేకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే విభిన్న ప్రతిభావంతులకు రూ 3 వేల పెన్షన్‌ను రూ.6వేలు పెంచుతూ తొలి సంతకం చేస్తానని నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించడంపై హర్షం వ్యక్తం అయ్యింది. సోమవారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దామచర్ల పాల్గొని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పరిపాలన పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో విభిన్నవంతుల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మధు, గోపాల్, కామేపల్లి శ్రీనివాసులు, బండారు మధన్, బొడ్డపాటి వెంకట్, ఉండవల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజు నియోజకవర్గ పర్యటనలో ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు,మేజర్‌న్యూస్: చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని తెలుగు దేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసని, అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడాని టీడీపీ కట్టుబడి ఉందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రజలకు తెలియచేశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలంలోని జమ్ములపల్లె, ఆదిమూర్తిపల్లె, అంకాలమ్మపల్లె, ఉయ్యాల వాడ, సింగంపల్లె, లింగాపురం, సూరెపల్లె, విట్టమూర్తిపల్లె, గడికోట, దేవ నగరం, సంజీవరాయునిపేట, దంతెరపల్లె, పరమేశ్వరనగర్, అంకిరెడ్డిపల్లె, ఓబులాపురం, దొడ్డంపల్లె, ముండ్లపాడు, గ్రామాలలో పర్యటన కొనసాగిస్తూ అవ్వ, తాతలు, అక్క, చెల్లెమ్మలు, మహిళలు, గ్రామ పెద్దలను కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడుతూ, నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాలకు టీడీపీ పెట్టింది పేరు అని, సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అండించటం జరుగుతుందన్నారు, యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4వేల పింఛను ఇస్తామన్నారు. పింఛన్ల విషయంలో వైఎస్సార్సీపీ శవరాజకీయాలు చేసిందన్నారు. అమరావతి విషయంలో 29వేల మంది రైతులు భూములు ఇచ్చారు. అమరావతి అభివృద్ధికి సమిష్టిగా 35,000 ఎకరాల భూమిని ఇచ్చారని, అమరావతి అభివృద్ధి ప్రణాళికా బద్ధంగా జరిగి ఉంటే, ప్రభుత్వం 10,000 ఎకరాల భూమిని సేకరించి, రాష్ట్రానికి గణనీయమైన ఆదాయాన్ని పొంది ఉండేదని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడని, తెలుగుదేశం పార్టీ ఉద్యోగాల్లో, కాలేజీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసింది. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల రవాణా, విక్రయంపై ఉక్కుపాదం మోపాలి

**ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలి**

**సెబ్ అధికారుల సమీక్షలో జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి వంటి మాదకద్రవ్యాల సరఫరా, విక్రయం, ఇతర రాష్ట్రాల అక్రమ లిక్కర్, అక్రమ ఇసుక, గ్యాంబ్లింగ్ వంటి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు తదితర అంశాలకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ కార్యాచరణపై సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లాఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లాలోని సెబ్‌పోలీస్ స్టేషన్ల వివరాలు, కేటాయించిన సిబ్బంది, స్టేషన్ నిర్వహణ, నమోదైన కేసుల, ఇతర ముఖ్య అంశాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించి ముద్దాయిలను అరెస్ట్ చేసి సకాలంలో కోర్టులో హాజరుపర్చాలని ఆదేశించారు. జిల్లాలో నాటు సారా తయారీ, రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నాటు సారా, గంజాయి అక్రమ రవాణా మూలాలను ఛేదించాలని, అమ్ముతున్న వారిపై దృష్టి సారించాలన్నారు. అక్రమ మద్యం రవాణా, నాటు సారా తయారీ, మాదక ద్రవ్యాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా సమాచార, నిఘా వ్యవస్థలను పటిష్ట పరుచుకోవాలని, పాతకేసుల్లోని నేరస్థులను బైండోవర్ చేయించాల న్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నం దున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎంసిసి పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని, ఎన్నికల నియమా వళికి కట్టుబడి విధులు నిర్వహించాలన్నారు. ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు సెబ్ ఈఎస్ రవి కుమార్, మార్కాపురం ఏఈఎస్ డి.ఎస్ దుర్గా ప్రసాద్, సిఐ వంశీధర్, సెబ్ సిఐలు పాల్గొన్నారు.



## శ్రీగిరిలో నేడు ఉగాది వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 9వ తేదీ మంగళవారం క్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు వెల్లడించారు. ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి విశేష పూజలు అభిషేకాలు, సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన నిర్వహిస్తారు.సాయంత్రం 6.30లకు ఉగాది ఆస్థానం, మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రిచే పంచాంగశ్రవణం కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో చేపడుతున్న కార్యక్రమాలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి. ప్రకాశం జిల్లా స్వీప్ టీం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం ఆర్‌జియుకెటి ఇంజనీరింగ్ కళాశాలలో జాయింట్ కలెక్టర్, ఎస్ఎన్‌పాడు రిటర్నింగ్ అధికారి రోనంకి గోపాలకృష్ణ అధ్యక్షతన యువ ఓటర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 100శాతం వోటింగ్ పార్టిసిపేషన్, ఎథికల్ వోటింగ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్‌జియుకెటి డైరెక్టర్ భాస్కర్ పాటిల్, ఎస్ఎస్‌పాడు యంపిడిఓ శ్రీహరి, జిల్లా నోడల్ అధికారులు బి.రవి, జ్యోతిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు, పాటలు, నాటిక ప్రదర్శనల ద్వారా ఓటు హక్కు, విలువ తెలియ చేస్తూ సందేశాత్మక కార్యక్రమాలు అందరినీ ఆలోచింప చేసింది.

## కరణం వెంకటేష్‌కు యానాది సంఘాలు మద్దతు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయితీ పరిధిలోని పలు యానాదిసంఘల పెద్దలు వేటగిరి సంజీవరావు ఆధ్వర్యంలో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ని కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈగ రమేష్, పొట్లూరి మహా లక్ష్మయ్య, కందేటి మరటియ్య, కత్తి పోలయ్య, చేవూరి దుర్గమ్మ, కోనేటి నాగేశ్వరరావు, వేటగిరి వెంకటేశ్వర్లు, చేవూరి శ్రీను, మేకల ఎలీషా, సిఎహ్.రాఘవేంద్ర ప్రసాద్, కత్తి రాయుడు, షేక్ ఫాతిమా, పకుల చిన్న కేశవులు, చింతలపూడి చంద్రమ్మ, కత్తి ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ముస్లిం వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ షేక్ ఖాజా హుస్సేన్ ఇంటి దగ్గర 80 తోఫా కిట్లు పంచడం జరిగింది. రూ.1000ల విలువ కలిగిన కిట్లను రంజాన్ పండుగ ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని పేదలందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం శివపురం సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.

## ఆగని ఇసుక దందా



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిలపల్లి ప్రాంతాల్లో యదేచ్ఛగా ఇసుక దందా జరుగుతున్నది. పట్టపగలే బైపాస్ రోడ్డు నుండి ఇసుక ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక అక్రమ రవాణా జరుగుచున్నది. పోలీసులకు అందిన సమాచారం ప్రకారం ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనంచేసుకొని వేటపాలెం పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లుగా వేటపాలెం ఎస్సై జి.సురేష్ తెలిపారు.

# వేసవిలో ఉపాధి పనులు నిరుపేదలకు జీవనాధారం: జిల్లా కలెక్టర్

బాపట్ల,మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ నుంచి విడుదలైన జలాలు బాపట్ల జిల్లాలోకి ప్రవేశించాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సాగర్ నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో జల వనరులు, ప్రాజెక్టులు అనుబంధ శాఖల అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.తాగునీటి అవసరాల కొరకు మాత్రమే విడుదల చేసిన జలాలను వృధా చేయరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు. పశ్చిమ కృష్ణ డెల్టా కింద కాల్వలకు ఒక వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల కాగా, 75 ట్యాంకులు, మూడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపాలన్నారు. నాగార్జున సాగర్ కాల్వల కింద 125 చెరువులను నింపడానికి 800క్యూసెక్కుల నీరు విడుదలైందన్నారు. నీటి చౌర్యం అరికట్టడానికి మండల స్థాయిలో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. మండల తహసిల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ లు, జలవనరుల శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ లు, డిఈ లు, ప్రజా ఆరోగ్యశాఖ, మునిసిపల్ ఏఈలను ఈ టీమ్ లో సభ్యులుగా నియమించామ న్నారు. రానున్న పది రోజులు క్లిష్టమైన పరిస్థితులుగా భావించచాలని,



తాగునీటిని దారిమళ్లించకుండా అధికారులు పెట్రోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశి ంచారు. నీరు వృధా కారదని, చివరిలో ఉన్న చెరువుల న్నిటికీ నీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక టీమ్ లను ఆర్డీవోలు నియమించాలన్నారు. ఆర్డీవోల నాయకత్వంలో 25 మండలాల టీమ్ లు పని చేయాలని సూచించారు. నియమితులైన మండల ప్రత్యేక అధికారులు సదరు మండలాల్లోనే ఉండాలని స్పష్టం చేశారు. ఏదైనా ఫిర్యాదులు వస్తే మండల ప్రత్యేక అధికారులే బాధ్యత వహించాల్సి ఉందన్నారు.ఉష్ణోగ్రత పెరుగుతున్నందున వడగాల్పులకు ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిలో ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వేసవిలో ఉపాధి పనులే నిరుపేదలకు జీవనాధారమ న్నారు. ఉపాధి పనులు కల్పించడంలో అధికారులకు నిర్లిప్తత ఉండరాదన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాల మేరకు ఉద్యోగులందరికీ పక్కాగా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి శిక్షణకు ఆర్వోలు విధిగా హాజరు కావాల్సి ఉందన్నారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జల వనరుల శాఖ ఎస్ఈ అబుతాలిమ్, ఈఈ మల్లికార్జున్ రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ విద్యాసాగర్, డిపిఓ రవికుమార్, ఆర్డీవోలు, ఇంజనీర్లు, తాహసిల్దార్ లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: కోన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాబోయే కాలంలో బాపట్ల నియోజకవర్గంను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వైసీపీ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి కోన రఘుపతి అన్నారు.కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం, పాత, కొత్తనందయపాలెంలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ కర్లపాలెం మండలంలోని మురుగు కాలవలు ఏర్పాటు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తానని ఆయన తెలియజేశారు. ఈసారి మొ దట ప్రాధాన్యత తాగునీటి సమస్యను పూర్తి చేసి ప్రతి ఇంటి ంటికి తాగునీరు వచ్చే విధంగా చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి ధీటుగా గ్రామాలలో ఉన్నా కాలిబాటలను పూర్తిస్థాయిలో సిసి రోడ్లతో నిర్మిస్తాన న్నారు. గ్రామాలు అభివృద్ధి తన ధ్యేయంగా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో పనిచేస్తానని ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో తాగునీరు, సాగునీరు, రోడ్లు కు మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి



జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాలు గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎంతో అభి వృద్ధి చెందాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సీతారామిరెడ్డి, ఎల్లావుల ఏడు కొండలు, బాపట్ల మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, బాపట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, జేఏసీ కన్వీనర్ వడ్డి ముక్కల డేవిడ్, బాపట్ల మండల అధ్యక్షులు చిన్న పోతుల హరిబాబు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరికలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కొణిదెన, చెన్నుపల్లి గ్రామల నుంచి టిడిపి పార్టీ నుండి వైసిపి పార్టీలో భారీగా చేరారు.బల్లికురవ మండలం కొణిదెన గ్రామానికి చెందిన షేక్ బుడే, వారి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు టీడీపీకి రాజీనామా చేసి వైఎస్ఆర్సీపీలో చేరుతున్న సందర్భంగా అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమి రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే చెన్నుపల్లి గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా, పలువురు కార్యకర్తలు టీడీపీకి రాజీనామా చేసి వైఎస్ఆర్సీపీలో చేరారు. హనిమిరెడ్డి వారికి కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీలు, మండల జెసిఎస్ ఇంఛార్జి, సర్పంచ్‌లు, బూత్ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా మిత్రులు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## రాక్షస పాలనను అంతమొందించాలి: ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలని టీడీపీ,జనసేన ,బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గ టీడీపీ, బీజెపి, జనసేన ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కర్లపాలెం మండలం నాగరాజుపాలెం, బోలాయపాలెం, తిమ్మారెడ్డి పాలెం, శ్రీరామ్ నగర్, బిడారి దిబ్బ, దిండువారిపాలెం గ్రామాలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు, ప్రజలు కార్యకర్తలు, అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. నాగరాజు పాలెం నుండి ప్రారంభ మైన ప్రచారంలో ముందుగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదుతో పాటు దర్గాలోనూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాగరాజు పాలెంలో ప్రధానమైన మంచినీటి సమస్య గురించి మాట్లాడుతూ తాగునీరే కాకుండా సాగు నీరుకి కూడా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామన్నారు. ఈ



సందర్భంగా నాగరాజు పాలెం సర్పంచ్ దంపతులైన మస్తాన్ బి, కాశిం లు వైసీపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే బాపట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామం వైసీపి పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదనిసంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుతో చంద్రన్న సారథ్యంలో, పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ప్రగతి పథాన నడిపిస్తామని నరేంద్ర వర్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల రూపురేఖలు మార్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన

పిట్టలవానిపాలెం,మేజర్‌న్యూస్: మండలం లోని సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్న బాపట్ల నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి కోన రఘుపతి తనయుడు కోన నిఖిల్ పార్టీలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్న మహిళలు అడుగడుగున స్వాగతం పలికిన గౌడ పాలెం మహిళలు మా మద్దతు మీకే అంటూ నిఖిల్ కు భరోసా ఇచ్చిన పిట్టలవానిపాలెం మహిళలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని బాపట్ల శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి తనయుడు నిఖిల్ తెలియజేశారు. సోమవారం పిట్టలవానిపాలెం మండల కేంద్రం లోన గణేష్ నగర్, కొత్తపేట, గౌడ పాలెం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ నిఖిల్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయాలు, రైతు భరోసా కేంద్రా



లు,ఆరోగ్య కేంద్రాలు నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బాగు చేశారని అయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సచివాలయాల ద్వారా పరిపాలన గుమ్మం ముందుకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇంకా ఆయా గ్రామాల పరిధిలో రాబోయే ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి జరగబోతుందని కోన నిఖిల్ వివరించారు. వచ్చే నెలలో జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కోన రఘుపతి ని ఎంపీగా నందిగం సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19వ తేదీన ఎమ్మెల్యేగా రఘుపతి నామినేషన్ దాఖలు చేయబోతున్నారని ఈ కార్యక్రమా నికి అందర్నీ పేరుపేరునాఆహ్వానిస్తున్నానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉయ్యురు లీల శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి ఎంపీపీ సీతారామరాజు, వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం, దొంతి రెడ్డి సింధు కోటిరెడ్డి,సర్పంచ్ బొలగాని అరు ణకుమారి సుబ్బారావు, రాష్ట్ర ఎస్సీ నాయకులు మండే విజయ్ కుమార్, జి. యన్ పాలెం సర్పంచ్ మాధవ రావు,మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు కుంతం ప్రసన్నరాజు, గుమ్మడి సీతయ్య, వాలి శివా రెడ్డి,కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# నేడు జాళ్లపాలెంలో తిరునాళ్ల



కొండపి, మేజర్‌న్యూస్: నేడు జాళ్లపాలెం బ్రాహ్మం గారి తిరునాళ్ల ఏటా ఉగాది పర్వదినాన జాళ్లపాలెం బ్రహ్మం గారి తిరునాళ్ల జరుగుతుంది. ఈ తిరునాళ్లకు సుమారు 100 ఏళ్ల పై బడి చరిత్ర వుంది. కొత్తపల్లి వీర బ్రహ్మయ్య అనే వీర బ్రహ్మేంద్ర స్వామి భక్తుడు, 100 క్రితం జీవ సమాధి అయ్యారు. అప్పటి నుంచి స్వామికి మొక్కు కున్న భక్తులు. తమ కోర్కెలు నెరవేరిన తరవాత ఎటా ఉగాది పర్వదినా విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయడం, ఎండు కొబ్బరి కాల్చడం, ఆనవాయితి. ఇక్కడ ఆలయం ముందు భక్తులు కాల్చిన ఎండు కొబ్బరి హెూమ గుండం సుమారు నేల రోజుల పాటు మండుతుంది. టన్నుల కొద్ది ఎండు కొబ్బరిని భక్తులు స్వామికి మొక్కుబడిగా హెూమ గుండంలో కాల్చడం విశేషం. జిల్లాలో జరిగే పేరెన్నికైన తిరునాళ్లలో జాళ్లపాలెం కూడా ఒకటి. ఈ తిరునాళ్లకు జిల్లాతో పాటు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరువుతారు. స్వామికి మొక్కులు చెల్లిస్తారు. భక్తుల సౌకర్యర్థం ఒంగోలు, కందుకూరు, పొదిలి డిపాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు. ఎటువంటి అవాంఛనియా సంఘటన లు చోటు చేసుకోకుండా పోలీస్‌లు పతిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేస్తారు. ఈ ఏడు ఎన్నికల దృష్ట్యా ఏర్పాట్లు భారీ స్థాయిలో లేక పోవచ్చని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జగన్ సీఎం కావాలని పాదయాత్ర

కొండపి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రానికి మరల ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వైసీపీ యువకులు కొందరు కొండపి నుంచి జాళ్లపాలెం బ్రహ్మంగారు గుడి వరకు పాదయాత్ర చేశారు.



వైసీపీ సీనియర్ నాయకులు బొక్కిశం సుబ్బారావు ఆధ్వర్యంలో యామవరపు బ్రాహయ్య, మహేష్‌లతో కూడిన సుమారు 15 మంది యువకులు. కొండపి నుంచి సోమవారం ఉదయం 10 కిలోమీటర్లు దూరంలోని జాళ్లపాలెం బ్రహ్మం గారి గుడికి కాళ్లకు చెప్పులు లేకుండా నడిచి వెళ్లారు. ఈ సారి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయాలని, కొండపి నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గెలవాలని, మరల రాష్ట్రానికి జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని బ్రాహ్మం గారి స్వామికి మొక్కుకున్నట్లు, స్వామి దర్శనం అనంతరం యువనాయకుడు వసంతరావు చెప్పారు. కార్యక్రమంలో యువకులు కొబ్బరి కాయలు కొట్టి, 2024వ నూతన సంవత్సరాది, ఉగాది అందరి జీవితాలో నూతన వెలుగులు నింపాలని మొక్కుకున్నట్లు తెలియజేశారు.

# కనిగిరి కాంగ్రెస్ అభ్యర్థి కదిరి భవాని ప్రచారం ప్రారంభం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కదిరి భవాని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రమైన ఎల్లిగండ్లలో బస్టాండ్ సెంటర్ నందు ప్రతి షాప్‌కు తిరిగి ప్రచార నిర్వహించారు ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తొలిసారి కనిగిరి



నియోజకవర్గానికి మహిళా అభ్యర్థిని కేటాయించడం పట్ల ఆమె హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారి కనిగిరి నియోజకవర్గానికి మహిళా అభ్యర్థిగా కేటాయించిన పట్ల కనిగిరి ప్రాంత మహిళలు ప్రత్యేకంగా షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కనిగిరి ప్రాంతానికి ఉన్న సమస్యలపై పోరాడుతామని కనిగిరి ట్రిబుల్ ఐటీ నింజు మెడికల్ కాలేజీ వెలుగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి కనిగిరి రావాలని కాంగ్రెస్ ముందు ఉంటుందని కనిగిరి ప్రాంతానికి రైలు రావాలి అంటే కాంగ్రెస్ కావాలి ఇంటింటి కుళాయిలు ద్వారా నీళ్లు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచార జోరులో తాటిపర్తి చంద్రశేఖర్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మూడు ప్రధాన పార్టీల నుంచి యర్రగొండపాలెం ఎమ్మెల్యే సీటుకు అభ్యర్థులు ఖరారయ్యారు. దీంతో వారు ప్రచారంలో వేగం పెంచారు. అందరికంటే ముందుగా వైసీపీ నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సోమవారం మా ఊరుకి చంద్రశేఖర్ అన్న ఎన్నికల ప్రచార కార్యక్రమం పుల్లలచెరువు మండలం అక్కపాలెం శతకోడు తెల్లగట్ల రెంటపల్లి మానేపల్లి గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో తాటిపర్తికి ఘన స్వాగతం పలికారు. ప్రజాదరణతో ప్రచారం హెూరెత్తించారు. ప్రతి గడప ప్రతి వీధి తిరుగుతూ రాన్నున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను ఆశీర్వదించాలని కోరారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతాయని లేకుంటే చంద్రబాబు నాయుడు వస్తే నిలివేస్తాడు అని ప్రచారం చేశారు. ఈ మేరకు ఆయన ఇంటింట ప్రచారం చేస్తూ ప్రజలతో కొంతసేపు ముచ్చటించి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నిత్యం మీతో ఉండి మీ సేవకుడిగా పనిచేస్తాను అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఎన్నో సదుపాయాలు కల్పించామన్నారు. అలాగే సోమవారం రాత్రి సమయంలో కూడా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి హైస్కూల్ సంఘం, ఎస్సీ కాలనీ కుటుంబాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘం, ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాల వారు వైసీపీని వీడి గ్రామ పార్టీ



అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, రాచగల్లు శివ కుమార్, దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజక వర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడాలనిసూచించారు.

# వైభవంగా ప్రసన్నాంజనేయునికి అరటి పండ్ల పూజ



అద్దంకి, మేజర్ న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి అరటి పండ్లతో పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ జరిగాయి. అనంతరం వేద పండితులు, అర్చకులు, ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక సుబ్రహ్మణ్య స్వామివారికి జీవద్వజ ఉష్ట్ర వాహనానికి నారికేళఫల సమర్పణ చేశారు. తదుపరి గణపతి పూజ, రిత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థాన వేద పండితులు, అర్చకులు పదివేల అరటి పండ్లతో పూజా



కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన, పంచహారతులు కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ ప్రొప్రైటర్ పానకాల శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు, అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ఎం.పి.డి.ఓకు రాజీనామ పత్రం అందజేసిన వాలంటీర్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీ నామాలు చేస్తున్నారు. దానిలో భాగంగా మార్కాపురం మండలం గజ్జలకొండ పంచాయతీ పరిధిలోని తూరుపల్లె సచివా లయం పరిధిలో మాలపాటి గ్రామానికి చెందిన సింగారెడ్డి గాలి రెడ్డి గల వాలంటీర్ స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు ఎంపీడీవో తోట చందనకి తమ రాజీనామా పత్రంను అందజేశారు.

# మజ్జిగ, మంచినీళ్లు తాగాలి

కొండపి, మేజర్‌న్యూస్: వేసవిలో ఎండ తాపం నుంచి రక్షణ పొందాలంటే ప్రతి ఒకరు మజిగ, మంచినీళ్లు ఏకువగా తాగాలని వెలుగు ఏపీఎం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రాయుడు జిరాక్స్ దుకాణం పక్కన వెలుగు ఆధ్వర్యంలో మంచినీటి, మజిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఏపీఎం మాట్లాడుతూ, వేసవి వాడాగాల్పుల దృష్ట్యా, ప్రభుత్వ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేసిన్నట్లు చెప్పారు. వేసవి ముగిసేంత వరకు నిత్యం కుండలోని చల్లటి మంచినీళ్లు, మజిగ ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు, బాటసారులు, వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే వారు, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆమె వెంట వెలుగు సిబ్బంది ఉన్నారు.



# నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,41,716లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.1,41,716లు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్లు ద్వారా రూ.47,660లు లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా రూ.22,990 శాశ్వత అన్నదాన పథకానికి రూ.27,318లు



దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ.29,232లు ఇతర విరాళం కింద రూ.9వేలు శాశ్వత పూజలకు రూ.5,516లు వచ్చినట్లు మహాప్రాకారం నిర్మాణానికి పామూరు పట్టణ వాస్తవ్యులు దగ్గుల శ్రీనివాసరెడ్డి కల్పన దంపతులు రూ.25,116లు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ నరసింహాబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

# ప్రజలకు క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు

**- ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాఢ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు నేటి నుండి సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది ప్రజలకు క్రోధి నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. ఈ క్రోధి నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో, మంచి క్రొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు మార్కాపురం గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# యడం బాలాజీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : మోదుగుల



మార్టూరు, మేజర్‌న్యూస్: నేతలు, కార్యకర్తలు, అభిమానులు సమిష్టిగా పనిచేసి యడం బాలాజీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు మార్టూరు విజయలక్ష్మీ కళ్యాణ మండపంలో పర్చూరు నియ్తెజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన పర్చూరు నియ్తెజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిధ్నిలుగా మాజీ పార్లమెంట్ సభ్యులు, పర్చూరు నియ్తెజకవర్గ ఎన్నికల పరిశీలకులు మ్తెదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ డిసి.యం.యస్ ఛైర్మన్ రావిరామనాథం బాబు పాల్గొని నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమిష్టిగా కృషిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో పర్చూరు నియోజకవర్గంలో ఎడం బాలాజీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని పర్చూరు నియోజకవర్గాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన కోరారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మళ్లీ కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల కన్వీనర్లు, మండల జెసిఎస్ కన్వీనర్లు, ఎంపిటీసీ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, వివిధ హోదాలలో ఉన్న ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సోషల్ మీడియా వారియర్స్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రగతి

**- గొట్టిపాటి కమల కిషోర్(బాబి)**





బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని గొర్రెపాడు గ్రామంలో టిడిపి-బిజెపి-జనసేన కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్(బుజ్జి)కు మద్దతుగా గొట్టిపాటి కమల కిషోర్ (బాబి) ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు,బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను అందజేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించి కరపత్రంలోని ప్రధానమైన ఆరు హామీలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా భాజపా -జనసేన-తెదేపా కూటమి విజయం తోనే రాష్ట్ర పురోగతి ఆధారపడి ఉందని, గత తెదేపా హయాంలో అద్దంకి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందు ఉండేదని వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అభివృద్ధి ఆగిపోయిన నియోజకవర్గాన్ని,రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే తన బాబాయి గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి)కు మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించి,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయితేనే అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.

# మళ్ళీ సీఎంగా జగనన్న గెలిపిద్ధాం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్ జగన్మోహనరెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా మన మందరం కలిసి గెలిపిద్ధామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక ఎంజీసీ మార్కెట్‌లో కొట్టు, కొట్టుకు తిరిగి వైసీపీ సంక్షేమ పథకాలను వ్యాపారులకు వినియోగ దారులకు వివరించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్య వచ్చిన నా ధృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని, పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. సీఎంగా వైయస్ జగన్మోహనరెడ్డిని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్ధిగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యేగా నన్ను మీరు గెలిపించాలని కరణం వెంకటేష్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో చిమటా సాంబు, మామిడాలరాములు, చీమకుర్తి రామకృష్ణ, గుంటూరు ప్రభాకర్‌రావు, చిన్ని లీలాధర్, తిరువీధుల రవి, శ్రీరామ్, వేణుగోపాల్, వలివేటి రాము, వేముల చంద్రశేఖర్, శ్రీరామ్ బుజ్జి, తాతా కుమారస్వామి, మేడూరి సాయి, సంకా రవి, వేమా బ్రహ్మనందం, చారుగుళ్ళ గురుప్రసాద్, యిరవలపాటి మురళి, చాదెల్ల చంద్రమౌళి, కోటా శ్రీమన్నారాయణ, గుంటూరు మాధవరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, గుర్రం రాఘవ, బాంబే సురేష్, నూనె సుబ్బారావు, హీరో హోండా సుబ్బారావు, మేడూరి శివ, టంగుటూరి సత్యనారాయణ, చెక్క అన్నపూర్ణ, శ్రీరామ్, సురేష్, శ్రీరామ్ రత్నాకర్, నేరెళ్ళ రాముడు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు, నేతలు, కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజలు, నేతలు కార్యకర్తలకు బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. షడ్గుణాలను పారద్రోలడానికి షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడిని సేవించి సుఖసంతోషాలతో, ఆయుః ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ తెలుగు సంవత్సరాది అన్నీ శుభాలు జరగాలని, రైతులకు మేలు కలగాలని, అక్కచెల్లెమ్మలు ఆనందంగా ఉండాలని, సకల వృత్తుల వారు సంతోషంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో ఆంధ్రప్రదేశ్‌లో నిత్య వసంతం నెలకొనాలని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. గత విజయాల స్ఫూర్తితో, భావి విజయ పరంపర వైపు దూసుకెళ్లాలి అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించిందని, దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్ఠమైనదని భారత ప్రగతి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ ఏపీలో ఎండీ కూటమి అధికారంలోకి రావాలి, ప్రజలకు ఇంకా మంచి జరగాలి. పశ్చిమ ప్రకాశంలో ప్రతిష్టాత్మక పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తయి నీరు ప్రవహించాలని అప్పుడు రైతులంతా సుఖసంతోషాలతో ఏరువాక సాగాలని కోరుకుంటున్నట్టు డాక్టర్ ఏలూరి వెల్లడించారు.

# రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యం



చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైతుందని ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక సప్తగిరి లాడ్జిలో సోమవారం ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడంతో పాటు ఐటీ హబ్, ఫిషరింగ్ హార్బర్, పెట్టుబడుదారులను ఆహ్వానించడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తామన్నారు. చేనేతలు అత్యధికంగా ఉన్న చీరాల ప్రాంతంలో టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేసి, ఎగుమతి రీసెర్చ్, ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని అన్నారు. నియోజకవర్గంలో దళితులు, ముస్లీం మైనార్టీ, వెనుక బడిన వర్గాల వారందరికీ స్కిల్ డెవెలప్మెంట్ స్కీం ద్వారా బ్యాంకు రుణాలు రాయితీపై అందజేయడం జరుగుతుందని అన్నారు. రైతుల పొలాలకు చివరి ఆయుకట్టు భూమి వరకు సాగు నీరు అందజేస్తామని, ఈపూరుపాలెంలో ఆటో నగర్‌ను ఏర్పాటు చేస్తామని, కుందేరు కాలువలో ఆక్రమణలను తొలగించి, ప్రజా ఆస్తులను రక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావుతో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్



చీరాల, మేజర్ న్యూస్: చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. స్థానిక దేవాంగపురి పంచాయితీలోని హస్తినాపురం వాటర్ ట్యాంక్ రోడ్డు వద్ద బూత్ కన్వీనర్ సూర్య బాలనందం అధ్యక్షతన చేనేత ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిధిగా ఎంఎం కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ చేనేతలకు విధించిన జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని, చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు అందజేసి, వారి సంక్షేమానికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా టి కృష్ణప్రసాద్‌ను నన్ను ఎమ్మెల్యేగా మీరందరూ కలిసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ది బుచ్చేశ్వరరావు, శ్రీరామ రమేష్, గంజి పురుషోత్తం, కౌతారపు జనార్ధనరావు, పృధ్వి వెంకటేశ్వర్లు, బండారు సాంబశివరావు, సజ్జా రేణికేశ్వరరావు, విఠల్ నాగేంద్రం, గుంటూరు రాంబాబు, సజ్జా హేమసుందర్, పెండెం లింగమూర్తి తదితర ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, చేనేత సంఘాలవారు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకై పెట్రోలింగ్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ప్రజలలో ధైర్యాన్ని నిపేందుకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న రెండో పట్టణ ఎసై సెంకటేశ్వర్లు అన్నా రు. సార్వ త్రిక ఎన్నికల నేపధ్యంలో సోమవారం స్థానిక ఐఎల్‌టీడీ కంపెనీ సమీపంలో ఉన్న రామ్‌నగర్, ఆదినారా యణపురం, న్యూకాలనీ తదితర ప్రాంతాలలో రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఉత్తర్వుల ప్రకారం రెండో పట్టణ సీఐ జి సోమశేఖర్ ఆధ్వర్యంలో రూట్ మార్చ్ నిర్వ హించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.



# ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు జగనన్న ద్వారానే సాధ్యం

## - బాపట్ల ఎంపీ నందిగం సురేష్





పంగులూరు, మేజర్ న్యూస్: ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నా ఒక్క జగనన్న ద్వారానే సాధ్యమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ అన్నారు. మండలంలోని కొండ మంజులూరులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అద్దంకి నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి తో కలిసి ఎంపీ నందిగం సురేష్ ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎంపీ సురేష్, హనిమి రెడ్డి లకు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న,సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్ళీ ముఖ్యమంత్రిగావైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని గెలిపించాలని కోరారు .,అదేవిధంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు గా తనను, అద్దంకి ఎమ్మెల్యే గా పానెం చిన్న హనిమి రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు జంపని రవి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ బెజ్జం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ , ఎంపీటీసీ సందీపోగు సుప్రియ రాంబాబు , నాయకులు జంపాని రాజా , సారథులు,బూత్ కమిటీ సభ్యులు,సోషల్ మీడియా మిత్రులు,వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ 45 మంది విద్యార్థులు ఎంపిక

వేటపాలెం, మేజర్న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు 8 తేదీ సోమవారం 'టి.వి.యన్ సుందరం ఫాస్టనర్స్ లిమిటెడ్' వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 45 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. టి.వి.యన్ సుందరం ఫాస్టనర్స్ లిమిటెడ్, శ్రీసిటి వారు క్యాంపస్ సెలక్షన్స్ కళాశాలలో బి.టెక్ మరియు పాలిటెక్నిక్ (ఇ.ఇ.ఇ. ఇ.సి.ఇ, మెకానిక్ బ్రాంచిలలో) 2024 విద్యా సం.లో పూర్తి చేయబోయే విద్యార్థులకు, 2021,22, 23 లలో పూర్తి చేసిన కళాశాల విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ సోమవారం సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలోని రిక్రూట్మెంట్ ఫెసిలిటి నందు నిర్వహించగా అందులో 45 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.జగదీష్ బాబు తెలియజేశారు. బి.టెక్ విద్యార్థులు 21 మంది మరియు 24 మంది డిప్లమో విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. బి.టెక్ విద్యార్థులకు నెలకు రూ.15,258లు, డిప్లమా విద్యార్థులకు నెలకు రూ.14,508లు వేతనం, ఇతర అలవెన్సులను ఇస్తారని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ యన్.పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ క్యాంపస్ సెలక్షన్లో ఎంపికైన విద్యార్థులకు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, వివిధవిభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన జిల్లా కాపు సంఘము నాయకులు వెలిశెట్టి శ్రావణి వెంకటేర్లు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మేమంతా సిద్ధం బహిరంగ సభలో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో పేదారికట్ల వద్ద పార్టీలో చేరారు. సీఎం పార్టీ వేసి ఆహ్వానించారు. సందర్భంగా శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు.

## కరణం వెంకటేష్కు రామన్నపేట గ్రామస్తులు సంపూర్ణ మద్దతు



వేటపాలెం, మేజర్న్యూస్: మండలంలోని రామన్నపేట గ్రామ వాసులు చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ని కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హరి, భాను, వంశీ, నాగ సూర్య, మణి, శివ, నరేష్, హరికృష్ణ, హరీష్, గోపి, రఫీ, జ్యోతి, పైది, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండగ మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### - మండల వైసీపీ కన్వీనర్ బత్తిన

జరుగుమల్లి, మేజర్న్యూస్: ఈనెల 9వ తేదీన ఉగాది పండుగ సందర్భంగా అన్ని గ్రామాల ప్రజలు ఈ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 10న అద్దంకిలో వకృత్వ, వ్యాసరచన పోటీలు

అద్దంకి, మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 10వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు నియోజకవర్గస్థాయిలో వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు అంకం కిరణ్ కుమార్, కందుల గంగాధర్ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ పోటీలలో ఆరవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చు అన్నారు. వ్యాసరచన అంశంగా అంబేద్కర్ జీవిత చరిత్రను, వకృత్వ అంశంగా జ్యోతిబాపూలే జీవిత చరిత్ర గురించి ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి 5116, ద్వితీయ బహుమతి 3116, తృతీయ బహుమతి 2116 రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా వకృత్వ పోటీలలో ప్రథమ బహుమతిగా 3116, ద్వితీయ బహుమతి గా 2116 లు, తృతీయ బహుమతిగా 1116 తో పాటు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9603107919, 9949303085 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## 10న మండల సర్వసభ్య సమావేశం

జరుగుమల్లి, మేజర్న్యూస్: ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే.జలజాక్షి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కో ఆప్షన్ మెంబర్, వివిధ శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## జువ్వలేరులో 24 గొర్రె పిల్లలు అనుమానాస్పద మృతి



పొదిలి మేజర్ న్యూస్ : పొదిలి మండలం జువ్వలేరు గ్రామంలో ఆదివారం 24 గొర్రె పిల్లలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. చెందిన చెందిన గొర్రె పిల్లలను సోమవారం మండల పశు వైద్య అధికారి డాక్టర్ మణి శేఖర్ పరిశీలించారు. వాటికి పంచనామా నిర్వహించి నివేదిక తయారు చేశారు. అయితే బాధితులు మాత్రం కావాలనే చంపేశారని ఆరోపణ చేస్తున్నారు. బాధితుల తెలిపిన వివరాల ప్రకారం సన్నిబోయిన నాగరాజు, సిరిమల్లె కోటేశ్వరరావు లకు మెమొరీ కార్డు విషయంలోఇద్దరి మధ్య కొద్దిపాటి గొడవ జరిగిందనీ దీనిపై కక్ష పెంచుకున్న సిరిమల్లె కోటేశ్వరరావు పొలాల్లో ఉన్న సన్నే బోయిన నాగరాజు కు చెందిన మందపై దాడి చేసి గొర్రెలను కత్తితో పొడిచి చంపేశారన్నారు. ఈ దాడిలో సన్నే బోయిన రోశయ్యకు చెందిన ఎనిమిది గొర్రె పిల్లలు, సన్నే బోయిన రామాంజనేయులుకు చెందిన 3 గొర్రె పిల్లలు,సన్నీ బోయిన శ్రీను 4, తిరపతయ్య 7, దోర్నాల శ్రీనివాసరెడ్డి కు చెందిన2 గొర్రె పిల్లలు మృతి చెందాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తెలుగుదేశం పార్టీకి భారీ షాక్

మార్టూరు, మేజర్న్యూస్: మండల పరిధిలోనే రాజుపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు పర్చూరు నియెజకవర్గ ఎన్నికల పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ డి.సి.యం.యస్ ఛైర్మన్ రావి రామనాథంబాబు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ చుండి సుజ్ఞానమ్మ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కొడుకు ఉయ్యాల అంకమ్మరావు, ఉయ్యాల రవి కిరణ్, ఉయ్యాల అశోక్, కంభ గోపి, ఉయ్యాల తిరుపతయ్య, ఉయ్యాల అనిల్, ఇతర నాయకులు ఉన్నారు.

## సుభాషిణికి జాతీయ ఉగాది పురస్కారం

చీరాల, మేజర్ న్యూస్: పాఠశాలకు విశిష్ట సేవలందించినందుకు గాను శంకరయ్య మండల ప్రైమరీ పాఠశాల ఎల్ఎస్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు బోడావుల సుభాషిణిపి జాతీయ ఉగాది పురస్కారం వరించింది. స్థానిక



దేవాంగపురి పంచాయితీ పరిధిలోని శ్రీస్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సుభాషిణికి ఈ అరుదైన పురస్కారం సొంతమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన బిబి హిందూ డిగ్రీ కళాశబూల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యాబోధన చేయడం అభినందనీయమని సుభాషిణిరి కొనియాడారు ఈ కార్య క్రమంలో నాసిక శివాజి, పింజల శైలజ, గుండ్లపల్లి శ్రీనివాసరావు, కూర్మా రాహుల్జీ, యారాసు అరుణ్బాబు, కన్నెగంటి కృపా సుధీర్, శిరీష, మడమంచి రాజేంద్రప్రసాద్, ప్రశాంతి తదితరులు పాల్గొని సుభాషిణీని అభినందించారు.

## ఘనంగా తేలప్రోలు రాకేష్ జన్మదిన వేడుకలు



సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కుందుర్తి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు కుమారులు రాకేష్ లోకేష్ జన్మదిన వేడుకలు కుందుర్తిలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తన యుడు గొట్టిపాటి హర్ష వర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్య క్రమంలో స్థానిక టిడిపి నాయకులు కొప్పుక కోటయ్య బోయపాటి పవన్ అడుసు మల్లి రాకి మోటుపల్లి రామకృష్ణ మదన్ టిడిపి సీనియర్ నాయకులు తేలప్రోలు శ్రీనివాసరావు కుప్పక కొండలు తదితరులు పాల్గొన్నారు

## చెక్పోస్ట్ వద్ద రూ.2.13. లక్షలు స్వాధీనం

దర్శి, మేజర్న్యూస్: నియోజకవర్గం పరిధిలోని కురిచేడు మండలంలో వెంగాయపాలెం చెక్ పోస్ట్ నందు పోలీస్, రెవెన్యూ సిబ్బంది పలు వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు రెండు వాహనల్లో ఏ విధమైన ఆధారాలు లేని రూ.2,13,000లు సీజ్ చేసినట్లు ఆర్ఓ లోకేష్ రావు తెలిపారు. ఫీల్డ్ సువెలయన్స్ టీమ్ వారి పంచనామా రిపోర్ట్ మూలకంగా సదరు డబ్బును స్వాధీనపరచుకుని డిస్ట్రిక్ట్ గ్రీవాన్స్ కమిటీకు అప్పగించి, తదుపరి చర్యలు తీసుకున్న వరకూ జిల్లా ట్రెజరీ నందు జమ చేయడమైనదని ఆర్ఓ తెలిపారు.

# ఈవిఎంల అనుసంధానంపై అవగాహన పెంచుకోవాలి : జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ.వి.ఎంల అనుసంధానం, అవసరమైన చోట సీల్ వేసే ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించడంపై సమగ్ర అవగాహన అవసరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. ఈ దిశగా ఆర్.ఓలకు, ఏ.ఆర్.ఓలకు, ఈ.వి.ఎం నోడల్ ఆఫీసర్లకు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన వర్క్ షాపులో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి ప్యాట్లను ఏ విధంగా అనుసంధానం చేయాలో ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన వీడియో ప్రదర్శన ద్వారా డెమో నిర్వహించారు. ఈ అనుసంధానంలో పాటించాల్సిన నిబంధనలను ఆయన వివరించారు. ఆర్.ఓ.బుక్లో పొందుపరచిన నిబంధనలపై అందరూ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ వర్క్షాప్‌లో పాల్గొన్న వారు తమ నియోజక వర్గాలలోని సెక్టార్ ఆఫీసర్లకు, బెల్‌సంస్థ సిబ్బందికి సహకరించే టెక్నీషియన్లకు కూడా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో అధికారులకు, రాజకీయ పార్టీల ఏజెంట్లకు సీటింగ్ ఏవిధంగా ఏర్పాటు చేయాలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని, ఈ.వి.ఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించే డెమోను కూడా ఈసందర్భంగా ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు. దివ్యాంగులకు, 85 సంవత్సరములు పైబడిన వృద్ధులకు ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగ్ పైన ఇప్పటికే ట్రైలన్ నిర్వహించినందున ఈ ప్రక్రియలో ఎదురైన సమస్యలను కలెక్టర్ తెలుసుకొని, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్-కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ.లు, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు : దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశంజిల్లా ప్రజలందరికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఉగాధి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సంవత్సరం కొత్త ఏడాదిలో కొత్త ఉత్తేజం, ఉల్లాసం, ఉజ్వల భవిష్యత్తును తెస్తుందని ఆకాంక్షించారు. షఢ్రుచులు( తీపి, చేదు, పులుపు, ఉప్పు,కారం, వగరు) లా కష్ట సుఖాల సమ్మేళనంతో ముందుకు సాగాలన్నారు. ఉగాది ప్రజలకు శాంతి, సంతోషం కలిగిస్తుందన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరూ తమ లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. ఆయా రంగాల వారు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అన్నదాతలు పాడి పంటలతో తులతూగాలన్నారు. రాష్ట్రానికి త్వరలో మంచి రోజులు రానున్నాయన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడ పాలి అన్నారు. తెలుగు ప్రజలందరికి నూతన సంవత్సరం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు: మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రజలకు శ్రీ క్రోధి నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగు వారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిది, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. ఈ క్రోధి నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో మంచి క్రొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ జిల్లా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు దర్శికి ఎమెల్యే మద్దిశెట్టి రాక



దర్శి మేజర్‌న్యూస్: దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం దర్శికి రానున్నట్లు ఎమెల్యే కార్యాలయం ప్రతినిధి వెంకీ తెలిపారు. ఉదయం 10గంటల నుండి క్యాంపు ఆఫీస్‌లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయన వర్గీయుల తో సమావేశం అవుతారని సమాచారం. దాదాపు గా రెండు నెలలు నుండి ఎమెల్యే దర్శికి రాలేదు. అందులో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ రోజు రావటం రాజకీయం ప్రాధాన్యత సంతరించుకుంది. తన అనుననీయులతో తమ రాజకీయ ప్రయాణం గురుంచి చర్చించే అవకాశం ఉంది.

## 14న ఎన్డీయే కూటమి ఆత్మీయ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 14వ తేదీన ఒంగోలులోని అష్టోనా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఎన్డీయే కూటమి ఆత్మీయ సమావేశం పోస్టర్‌ను మాగుంట రాఘవరెడ్డి ఆవిష్కరించారు. సోమవారం నగరంలోని మాగుంట కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చైతన్య, ముత్యాల కళ్యాణ్, జొన్న వెంకట్, నగభువనేశ్వర్, టిడిపి అభిమానులు, నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# దామచర్లను గెలిపించండి: వజ్జిరెడ్డిపాలెంలో నాగసత్యలత ప్రచారం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధను గెలిపించాలని ఆయన సతీమణి నాగ సత్యలత ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలం వజ్జిరెడ్డిపాలెంలో విస్తృతంగా పర్యటించారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ 6పథకాలను అమలు జరుగుతుందని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాగసత్యలతతో పాటు ఆమె కుమార్తె దామచర్ల అనీషాలక్ష్మి, మండల తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసీలంతా ఐక్యతగా ఉండాలి

## ప్రకాశంలో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

### బిసి సాధికార కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ :జిల్లాలోని బీసీలందరూ సమైక్యంగా ప్రకాశం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. ఒంగోలులోని ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన బీసీ సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని పార్లమెంట్ అధ్యక్షుల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని ప్రసంగించారు. నూకసాని మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ బీసీల పార్టీ బీసీలను చట్ట సభలలో తగిన గుర్తింపు ఇచ్చి వారి రాజకీయ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. రాజకీయంగా చిన్న చిన్న కులాల్లోని నాయకత్వాన్ని బయటకు తెచ్చి వారి సమస్యలను వారే పరిష్కరించుకునే విధంగా బీసీ కులాల సాధికార కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన కనీసం వాటికి నిధులు, విధులు లేకుండా చేసి బీసీ సాధికారతను అపహాస్యం చేసిందని, నిజమైన బీసీల సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బీసీలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందని దీనిని బీసీ ప్రజలందరికీ వివరించి చెప్పాల్సిన బాధ్యత బీసీ సాధికార కమిటీ అధ్యక్షులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఉందని దీనిని మనం జనంలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సి ఉంటుందని నూకసాని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు రాష్ట్ర నాయీబ్రాహ్మణ కమిటీ సభ్యులు పిల్లుట్ల సుధాకర్, రాష్ట్ర ముదిరాజ్ కమిటీ సభ్యులు ఈర్ల విజయ్‌కుమార్‌రాజు, రాష్ట్ర చాట్టాడ శ్రీ వైష్ణవ కమిటీ సభ్యులు టి.లక్ష్మీనారాయణ, ఒంగోలు పార్లమెంట్ బీసీ వడ్డెర సాధికార కమిటీ అధ్యక్షులు బి.వెంకటరత్నం, యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు పులివర్తి సాయిబాబా, రజక కమిటీ సభ్యులు పురిమెట్ల ఎల్లయ్య, వడ్డెర సాధికార కమిటీ సభ్యులు వల్లెపు కోటేశ్వరరావు, ఉప్పు బాబు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



# మీకు తోడుగా ఉంటా... నాకు అండగా నిలవండి

**సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి, టిడిపికి పట్టం కట్టండి**

**6వ డివిజన్‌లో అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల ప్రచారం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 6వ డివిజన్‌లో జనం కోసం జనార్ధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. సైకో జగన్ పోవాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయ్యాలని పిలుపునిచ్చారు. చంద్రన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. ఎన్డీయే అభ్యర్థుల గెలుపుకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచగుండ్ల వెంకట్రావు, బండారు మాధన్, ములగా రమేష్, డివిజన్ అధ్యక్షులు కోసూరి శ్రీను, గుర్రం శ్రీను, ఎండేటి వంశీ,ఆవుల శ్రీను, శంకరపు శ్రీరాములు, బొడ్డు సురేష్ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాళ్లపాడు ఎడమకాలువ పనులు పూర్తిచేయిస్తా: ఇంటూరి

## వలేటివారిపాలెం మండలంలో నాగేశ్వరరావు విస్తృత ప్రచారం





వలేటివారిపాలెం, మేజర్ న్యూస్ : ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న రాళ్లపాడు ఎడమ కాలువ పనులను అధికారంలోకి రాగానే పూర్తి చేసి మెట్ట భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటానని కందుకూరు నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు, కలవళ్ల గ్రామాలలో ఆయన సోమవారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావుకు ఆయా గ్రామాల ప్రజలు నీరాజనాలు పట్టారు. అడుగడుగునా హారతులతో స్వాగతం పలుకుతూ, మీ వెంటే మా పయనం అంటూ పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. నలదలపూరులో ప్రతి ఒక్కరిని పేరుపేరునా నాగేశ్వరరావు పలకరిస్తూ, అందరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తర్వాత అత్తగారి ఊరైన కలవళ్లలో నాగేశ్వరరావుకు బ్రహ్మరథం పట్టారు. మా ఊరి అల్లుడు, మా నాగేశ్వరరావు అని ఉప్పొంగిపోతూ, గ్రామం అంతా ఏకమై ఆయనకు ఓట్లు వేస్తామని సంతోషంగా చెప్పారు.



నాగేశ్వరరావు మాట్లాడుతూ రాళ్లపాడు ఎడమ కాలువ పనులు సగంలో నిలిచిపోతే, ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దాని గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. 22 నెల క్రితం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రామాయపట్నం పోర్టు శంకుస్థాపనకు వచ్చినప్పుడు, ఎడమ కాలువ పనుల కోసం 25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు గొప్పగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ వాటిలో ఒక్క పైసా కూడా నిధులు విడుదల చేయలేదని అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి దిక్కు లేకుండా పోయిందని, ఈ ప్రాంత ప్రజలు వైసీపీకి మరోసారి ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రాళ్లపాడు ఎడమ కాలువ పనులను వేగవంతంగా పూర్తి చేసి లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో సాగు, తాగునీరు అందేలా కృషి చేస్తానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

ఇంకా నలదలపూరు, కలవళ్ల గ్రామాల నుంచి చుట్టుపక్కల గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు కుంటల అభివృద్ధి, అవసరమైనచోట్ల కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం, ఇళ్ల పట్టాలు, పక్కా ఇళ్ల నిర్మాణం.. తదితర మౌలిక వసతులన్నీ సమకూరుస్తానని చెప్పారు. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంతో పాటు పింఛన్ 4 వేలకు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచి ఇస్తామని తెలిపారు. స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన మీ అందరి వాడినైన తనను ఎమ్మెల్యే గా, నిస్వార్థ సేవకుడైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు.

మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అత్తోట రమేష్, స్వర్ణ చిన్న నాంచారయ్య, నాయకులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి డేగల దొరస్వామి నాయుడు, నవులూరి కృష్ణయ్య, మన్నం కృష్ణ, పొన్నగంటి రామయ్య, అత్తోట రవి, అత్తోట విశ్వనాథం, మోదేపల్లి నారాయణ, మోదేపల్లి బ్రహ్మయ్య, పువ్వాడి వెంకటసుబ్బయ్య, పువ్వాడి రమేష్, మన్నం మహేశ్వరరావు, కంద్రా శీను, కంద్రా సురేష్, తల్లపనేని రమేష్, అబ్బూరి మాల్యాద్రి, మోదేపల్లి రవి, మోదేపల్లి వెంకట నరసింహం, తానికొండ నాగేశ్వరరావు, పిట్ట అంకయ్య, బీరకాయ రమేష్, పెంచలయ్య, ప్రభుదాస్, గంగయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలు వైసీపీ తగిన గుణపాఠం చెప్పాలి





సంతమాగులూరు, మేజర్ న్యూస్ : ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ సోమవారం పరిటాలవారిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఇంటింటికి వెళ్లి టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ,అభివృద్ధి కర పత్రాలను ప్రజలకు అందజేశారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఓటు వేసి గెలిపించాలని కోరారు,ఈ సందర్భంగా ఒక్కఛాన్స్ అని జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని అన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, టీడీపీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుంని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. పన్నులు, చార్జీలు పెంచనని హామీలు గుప్పించిన జగన్ అధికారంలోకి రాగానే ప్రజలపై ఎడా పెడా బస్సు, విద్యుత్ చార్జీలు,నిత్యావసర సరుకుల ధరలు పెంచారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అమలయ్యాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీ తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పరిపాలనాధక్షుడు, విజన్ కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును గెలిపించి రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి,బిజెపి జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణపై శిక్షణ

కొండేపి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్ట్యా 335 మంది, పి.వో, ఎ.పి.వోలకు పోలింగ్ నిర్వహణపై స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు వెలుగొండ ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ కె.ఝాన్సీలక్ష్మి పర్యవేక్షణలో ఆర్వో అరవకుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిబ్బంది వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈవిఎంల నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 335 మంది సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్, పిఓలు, ఏపీవోలు, వీఆర్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈవో అనిత రోజా రాణి, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఎస్.సుబ్బారావు, ఎమ్మార్వో బి.కిరణ్ కుమార్, ఎంఈవో పి.రామారావు, ఆరు మండలాల ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.




# బిఆర్ ఆక్స్ ఫర్డ్ లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

కందుకూరు మేజర్ న్యూస్ :పట్టణంలోని స్థానిక పామూరు రోడ్లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో సోమవారం ముందస్తు గా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగువారి నూతన సంవత్సరం సందర్భంగా ఉగాది లక్ష్మి పూజ చేసి బాలబాలికలకు షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో ప్రాంగణాన్ని అలరించారు. ఈ సందర్భంగా ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ..తెలుగువారి తొలి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలు కలగజేయాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర రావు మాట్లాడుతూ ఉగాది పచ్చడి లా మానవ జీవితం కూడా షడ్రుచుల లాగే అనేక అంశాల సమ్మేళలనమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బుగ్గచలం ట్యాంక్ పరిసరాలను సుందరవనంగా తీర్చిదిద్దుతా

**- కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి**

పొదిలి, మేజర్ న్యూస్: పొదిలి బుగ్గ చలం ట్యాంక్ పరిసర ప్రాంతాన్ని సుందర వనంగా తీర్చిదిద్దుతానని నగర పంచాయతీ కమిషనర్



చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గతంలో పడగొట్టిన నీటి ట్యాంక్ ప్రదేశంలో జెసిబి సహాయంతో ఆ ప్రదేశాన్ని చదును చేసి మరమ్మ త్తులు చే చేపడుతున్నా మన్నారు. ఆ ప్రాంతం అన్యక్రాంతం కాకుండా త్వరలో అత్యంత సుందర ఉద్యానవనంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రతిరోజు నిత్యం ఎదో ఒక సమస్యలపై దృష్టిసారిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తీరును పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొదిలి నగర పంచాయతీ సిబ్బందిలిపాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన వైకాపా కుటుంబాలు

కందుకూరు, మేజర్ న్యూస్ : ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘం, ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాల వారు వైసీపీని వీడి



గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, రాచగల్లు శివకుమార్, దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడాలని సూచించారు.

## పేదలకు రంజాన్ తోఫా పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రంజాన్ పండుగ సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని 80 మంది పేద ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను సోమవారం సాయంత్రం పంపిణీ చేసినట్లు ముస్లిం వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్ తెలిపారు. పేద ముస్లింలు సైతం రంజాన్ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసినట్లు కాజా హుస్సేన్ తెలిపారు. వెయ్యి రూపాయల విలువ గల సరుకులను 80 మంది పేదలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి నాయకులు మార్కెట్ ఖాజా, హాఫీస్ సాహెబ్, లతీఫ్ ఖాన్, షుకుర్, సూరజ్, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 8న సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్ల జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది మంచి ఆరోగ్యం, సంపద, ఆనందం, ఉల్లాసాన్ని ఇవ్వాలని, తలపెట్టే కార్యాలు నిర్విఘ్నంగా పూర్తికావాలని, ఉగాది వెలుగులు జీవితంలో నూతన కాంతిని తెస్తాయని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందని, ఉగాది పేరులోనే ఏడాది ప్రారంభమని అర్థం ఉందని తెలిపారు. ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగ అని, తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచులతో కలగలసిన ఉగాది పచ్చడి లాగే పోలీసు ఉద్యోగి జీవితంలో కూడా పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఉంటాయని వాటిని ధైర్యంగా అధిగమించినప్పుడే ఆనం దాలు, సుఖ సంతోషాలు దరిచేరతాయని ఎస్పీ తెలిపారు.

## అద్దంకి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: 2015 వ సంవత్సరంలో సెప్టెంబర్ నెలలో అద్దంకి మండలం శింగరకొండ పాలెం గ్రామానికి చెం దిన కంకనంపాటి కోటేశ్వరరావు, 54 సం.లు సరుకుల కోసం అద్దంకి పట్టణానికి వచ్చి తిరిగి తన మోటారు సైకిల్ మీద నామ్ హైవే పై శింగరకొండ పాలెం గ్రామంకు వెళుతుండగా బల్లికురవ మండలం, సూరేపల్లి గ్రామానికి చెందిన నిందితుడు గుర్రాల రాములు 56 సం.లు ఏపీ 27 వై 5575 అను నెంబర్ గల ఆటోను నిర్లక్ష్యంగా, అతివేగంగా నడుపుకుంటూ వచ్చి కోటేశ్వరరావు బైక్ ను వెనుకవైపు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అతడు మృతి చెందినాడు. మృతుని కుమారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సి.హెచ్.వెంకటేశ్వర్లు క్రైమ్ రిపోర్ట్ నెంబర్ : 227/15 యు/ఎస్ 304(ఏ) ఐపిసి గా కేసు నమోదుచేసి నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, శవపంచనామా నిర్వహించి, సాక్షులు చెప్పిన వాంగ్మూ లాలను రికార్డు చేసుకొని, భౌతిక సాక్షాదారాలను భద్రపరచి తగిన సాక్షాదారాలతో నిందితుడిని అరెస్ట్ చేసి సంబంధిత కోర్ట్ లో అభియోగపత్రం దాఖలు చేసినారు. కేసు ట్రయిల్ కు వచ్చినప్పటి నుండి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అద్దంకి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఎప్పటికప్పుడు ట్రయిల్ ను పర్యవేక్షిస్తు, సాక్షులు నిర్భయంగా, తగిన రీతిలో సాక్ష్యం చెప్పే విధం గా తర్ఫీదు ఇచ్చి, కోర్ట్ కానిస్టేబుల్ బి.వెంకట రమణ ద్వారా సాక్షులను వాయిదా సమయానికి కోర్ట్ లో హాజరు పరచగా, పిపి జాకీర్ అహమ్మద్ వాదనలు వినిపించి నిందితుడిపై మోపబడిన నేరం రుజువు చెయ్యగా, అద్దంకి ఏ జె ఎఫ్ సి ఎం కోర్ట్ న్యాయమూర్తి నూకతోటి ప్రియదర్శిని నిందితుడు గుర్రాల రాములుకు ఒక సం వత్సరం జైలు శిక్ష, రూ.1000/- జరిమానా విధిస్తు ఏప్రిల్ 8న సోమవారం తీర్పు వెలువరించారు. కేసు ట్రయిల్ ను పర్యవేక్షించి నిందితునికి శిక్ష పడేవిధంగా కృషిచేసిన అద్దంకి పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణయ్యను, పిపి జాకీర్ అహ మ్మద్ ని, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు







అమృతలూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలోని అమృతలూరు మండలంలోని మూల్పూరు గ్రామంలో సోమవారం ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనంద బాబులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తెలుగు దేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు వెంట రాగా ప్రచార రథంపై ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఇరువురు గ్రామంలోని ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. పలు ప్రాంతాలలో వీరి ఇరువురికి హారతులు ఇచ్చి, పలువురు మహిళలు ఆశీర్వదించారు. దారి పొడవునా పూల జల్లులు కురిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి: గొట్టిపాటి కమల కిషోర్(బాబి)





బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని గొర్రెపాడు గ్రామంలో సోమవారం టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్(బుజ్జి)కు మద్దతుగా గొట్టిపాటి కమల కిషోర్ (బాబి) ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను అందజేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించి కరపత్రంలోని ప్రధానమైన ఆరు హామీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా భాజపా, జనసేన, తెదేపా కూటమి విజయంతోనే రాష్ట్ర పురోగతి ఆధారపడి ఉందని, గత తెదేపా హయాంలో అద్దంకి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందు ఉండేదని వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అభివృద్ధి ఆగిపోయిన నియోజకవర్గాన్ని, రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే తన బాబాయి గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి)కు మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయితేనే అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు





అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలోని అమృతలూరు మండలంలో ని మూల్పూరు గ్రామంలో సోమవారం ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు వెంటరాగా ప్రచార రథంపై ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఇరువురు గ్రామంలోని ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. పలు ప్రాంతాలలో వీరి ఇరువురికి హారతులు ఇచ్చి, పలువురు మహిళలు ఆశీర్వదించారు.దారి పొడవునా పూల జల్లులు కురిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా ఎన్ని కల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. ఎన్ని కల నిర్వహణ, సంసిద్ధతపై రిటర్నింగ్ అధికారులు, సం బంధిత నోడల్ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహిం చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామగ్రి సేకరణ, కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాల న్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్ర ణ, నామినేషన్ పత్రాల ముద్రణ, రాజకీయ పార్టీలకు అందించే ఓటర్ల జాబితా ముద్రణ శరవేగంగా చేపట్టా లన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎం యంత్రాలు, ఎన్నికల సిబ్బంది తరలింపు కొరకు వాహనాలు సిద్ధం చేసుకోవాలని సూచి ంచారు. ఏవీఎం యంత్రాల ర్యాం డమైజేషన్ ప్రక్రియ కు ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములు మూడు రోజుల్లో సిద్ధం చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, ఫ్లయిం గ్ స్క్వాడ్ నివేదికలు ఎప్పటికప్పుడు కమిషన్ కు పంపాలన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కొరకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పా టు చేయాల



న్నారు. సి-విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యా దులను 100 నిమిషాల లో పరిష్కరించాలని అధికారు లను ఆదేశిం చారు. ఓటు హక్కు వినియోగంపై స్వీప్ కార్యక్రమాలు విస్తృత ంగా చేపట్టాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్, గ్రీవిన్స్ సెల్, వివిధ విభాగాల ప్రత్యేక సెల్ పనితీరు, ఎక్స్పెండచర్ కమిటీ పనితీరుపై ఆరా తీశారు. ఎన్నికలకు సంబంధించిన విధి నిర్వహణలో ఉండే ఉద్యోగుల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయ న పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జి ల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధి కారి సిహెచ్ సత్తిబాబు, ఏఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్వో లు, నోడల్ అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## క్విస్‌లో ఉగాది, రంజాన్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ విద్యా సంస్థ ఉగాది, రంజా న్ పండుగల వేడుకలను నిర్వహించారు. చైర్మన్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్‌పర్సన్ గాయత్రి, ప్రిన్సిపాల్ వై.వీ. హనుమంతరావు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కళాశాలలో జరిగిన కార్యక్రమాలను అందరు ఆనందించారు. విద్యార్థులు చేసిన ఉగాది పచ్చడిని తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందచేశారు.

## పరిపూర్ణపు బ్రతుకు

సంవత్సరమంతా నా ఉసెత్తరు నేను
వేపనని చేదునని నా జోలికి రారు
సంవత్సరాంతాన నేనెక్కడున్నా దరి
చేరతారు ఏరి ఏరి ఎంచుకొని
ఎత్తుకుపోతారు ఉగాదినాడు.
అడవులు కొండలు తరుగుచుండే
ఉష్ణోగ్రతలు పెరుగుచుండే.
సమతుల్యంలోపించే కాలుష్యం పెరిగే
ఆరోగ్యానికి పంటలకు హాని
జరుగుచుండే.
కొత్త సంవత్సరం అరుదెంచే ఎలక్షన్స్
జాతర మొదలాయే వరాల జల్లులు
కురిపిస్తుండే కక్ష్య సాధింపులు
పెరుగుతుండే.
తల్లి ఒడిలో పెరగవలసిన చిన్నారులు
ఆయావడిలో పెరుగుచుండే నాలుగు
ముద్దలు ఆయా కి ఒక ముద్ద చిన్నారి
కి. ఆకలై ఏడిస్తే కాకి గోలంటాది గుక్క
పెట్టి ఏడిస్తే గుడ్లగూబలా చూస్తాది.
ఆట బొమ్మలు ఇచ్చి ఆడుకోమంటాది.
అమ్మ రావాలి నన్ను తీసుకు పోవాలి.
నాగరికత పెరిగే అమ్మ రుచులు
కరువాయే. తెల్ల బువ్వ వొండుచుండే
కూరలు కొట్లో కొనుచుండే. సమతా
మమతా కరువాయే.
ఓ శ్రీ క్రోధి నామ సంవత్సరమా మా
యువతకు సత్య గుణమును నేర్పి
శాంతి సహనములు పెంచి ఉపాధి
కల్పించు ఓ అమ్మ! పరిపూర్ణపు
బ్రతుకునిస్తావని ఆశిస్తున్నాం ఓ అమ్మ.
స్వాగతం స్వాగతం ఓ క్రోధి నామ
సంవత్సరమా!

\- రచన
ఎం. మాల్యాద్రి రావు